అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కార్డు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి 93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
93962 18955

సంపుటి : 17 సంచిక : 230 | 29-09-2025 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## పదేళ్లు సమయం ఇవ్వండి..

# న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా..



- భవిష్యత్తుకు పునాదులు..
- నిజాం కాలంలో సికింద్రాబాద్ అభివృద్ధి
- గతం నుంచి భవిష్యత్‌కు పునాదులు
- ఓ మంచి ఆలోచనతో ఈ అభివృద్ధి కార్యక్రమం
- సీఎం రేవంత్‌రెడ్డి



వివరాలు 2లో..

ఫ్యూచర్ సిటీపై కొందరూ కావాలనే రాజకీయం చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ అంటూ విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనకు ఇక్కడ భూములు ఉన్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భవిష్యత్ తరాల కోసమే ఫ్యూచర్ సిటీ నిర్మాణమని ఉద్ఘాటించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమం ఇవాళ (ఆదివారం) జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు.

## తెలంగాణ గ్రూప్-2 తుది ఫలితాలు విడుదల

- టీజీపీఎస్సీ గ్రూప్-2 ఫైనల్ ఫలితాలు శనివారం విడుదల
- మొత్తం 783 ప్రభుత్వ ఉద్యోగాలకు అభ్యర్థుల ఎంపిక పూర్తి
- 5.5 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా తుది జాబితా ప్రకటన
- దసరా పండుగలోపే నియామక పత్రాలు అందించేందుకు ఏర్పాట్లు
- పరీక్షల తర్వాత 10 నెలల్లోనే ఫలితాలు ఇచ్చామన్న టీజీపీఎస్సీ చైర్మన్
- అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న మెరిట్ జాబితా

తెలంగాణలో గ్రూప్-2 ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది అభ్యర్థుల నిరీక్షణకు తెరపడింది. 2022 నోటిఫికేషన్‌కు సంబంధించిన 783 గ్రూప్-2 పోస్టుల తుది ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నేడు ప్రకటించింది.




వార్త 2లో

2లో..



## కరూర్ తొక్కిసలాట: 40కి చేరిన మృతుల సంఖ్య..

- న్యాయస్థానం మెట్లెక్కిన విజయ్ పార్టీ
- కరూర్ లో విజయ్ సభలో తొక్కిసలాట.. 40కి చేరిన మృతుల సంఖ్య
- ఘటనపై స్వతంత్ర, పారదర్శక విచారణ కోరుతూ మద్రాస్ హైకోర్టులో టీవీకే పిటిషన్
- సోమవారం మధ్యాహ్నం మదురై బెంచ్ లో అత్యవసర విచారణ
- జ్యుడీషియల్ కమిషన్ తో విచారణకు సీఎం స్టాలిన్ ఆదేశం
- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం ప్రకటన



## శాంతించిన మూసీ..

- ఎంజీబీఎస్‌లో బురద తొలగింపు పనులు వేగవంతం
- మూసీ నదికి తగ్గిన వరద ఉద్ధృతి
- ఎంజీబీఎస్‌లో భారీగా పేరుకుపోయిన బురద
- శుభ్రపరిచే పనుల్లో నిమగ్నమైన ఆర్టీసీ సిబ్బంది
- మధ్యాహ్నం నుంచి బస్సులకు అనుమతి లభించే అవకాశం
- ప్రత్యామ్నాయ ప్రాంతాల నుంచి కొనసాగుతున్న బస్సు సర్వీసులు
- పికప్ పాయింట్లకు వెళ్లాలని ప్రయాణికులకు అధికారుల సూచన

వార్త 2లో

## ఇప్పుడున్న సిటీని ముంచేసి ఫ్యూచర్

# సిటీని కడతాడట..

### సీఎం రేవంత్ పై కేటీఆర్ సెటైర్



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లతో విరుచుకుపడ్డారు. 'ఇప్పుడున్న సిటీని ముంచేసి ఫ్యూచర్ సిటీ కడతాడట' అంటూ ఆయన ఎద్దేవా చేశారు. సిటీకి మెట్రోను రద్దు చేసి ఫ్యూచర్ సిటీకి మెట్రో ప్రణాళిక వేయడంలోనే రేవంత్ రెడ్డి చావు తెలివితేటలు బయటపడ్డాయని మండిపడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని రేవంత్ రెడ్డి సొంత పార్టీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వ్యాసాలు రాస్తున్నాడని కేటీఆర్ గుర్తుచేశారు. అధికార పార్టీకి చెందిన మరో ఎమ్మెల్యే.. 'మా ముఖ్యమంత్రి నిధులు ఇవ్వడంలేదని వరల్డ్ బ్యాంకుకు లేఖలు రాస్తున్నాడు' అని, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అంత అధ్వాన్నంగా ఉందని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నికల రూపంలో ప్రజలకు మంచి అవకాశం దొరికిందని కేటీఆర్ అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తుచేసేందుకు బాకీ కార్డులను ప్రజలకు అందజేస్తున్నామని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## ముగిసిన సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమావేశం

### అస్వస్థతతో ఉన్న పవన్‌ను హైదరాబాద్‌లోని నివాసంలో పరామర్శించిన సీఎం చంద్రబాబు

ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ముఖ్య మంత్రి చంద్రబాబు పరామర్శించారు. వైరల్ జ్వరంతో బాధపడు తున్న పవన్‌ను ఆయన హైదరాబాద్‌లోని నివాసంలో ఆది వారం మధ్యాహ్నం కలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని చంద్రబాబు అడిగి తెలుసుకు న్నారు .ప్రస్తుతం జ్వరం తీవ్రత తగ్గిందని, అయితే ఎడతెరిపి లేకుండా వస్తున్న దగ్గు ఇబ్బంది పెడుతోందని పవన్ ముఖ్యమం త్రికి వివరించారు. వైద్య పరీక్షల అనంతరం, దీర్ఘకాలిక బ్రాం కైటిస్ కారణంగానే దగ్గు, గొంతు నొప్పి వస్తున్నట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చం ద్రబాబు... పవన్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.



## డ్రగ్స్ కేసులో నటి సంజనాకు సుప్రీంకోర్టు నోటీసులు

- నటిపై కేసును ఇప్పటికే కొట్టివేసిన కర్ణాటక హైకోర్టు
- దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన కర్ణాటక ప్రభుత్వం
- నైజీరియన్ డ్రగ్ పెడ్లర్ తో సంజనా సంబంధాలపై ఆరోపణలు



డ్రగ్స్ కేసులో నటి సంజనా గల్రానీకి కర్ణాటక హైకోర్టు క్లీన్ చిట్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ సిద్ధరామయ్య ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. ఈ కేసులో సుప్రీంకోర్టు తాజాగా నటి సంజనా గల్రానీతో పాటు మిగతా వారికి నోటీసులు జారీ చేసింది. డ్రగ్స్ పంపిణీ, విక్రయం ఆరోపణలతో సంజనా గల్రానీ గతంలో అరెస్టయ్యారు. ఈ కేసును విచారించిన కర్ణాటక హైకోర్టు.. ఆమెకు క్లీన్ చిట్ ఇచ్చింది.అయితే, విచారణలో సంజనా ఫోన్ కాల్స్ డాటా, ఇతర వివరాలు, నగదు లావాదేవీలతో పాటు నైజీరియన్ డ్రగ్ పెడ్లర్ తో ఆమెకున్న సంబంధాలను కర్ణాటక హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని ప్రభుత్వం ఆరోపించింది.

# తెలంగాణ గ్రూప్-2 తుది ఫలితాలు విడుదల

**టీజీపీఎస్సీ గ్రూప్-2 ఫైనల్ ఫలితాలు శనివారం విడుదల**

**మొత్తం 783 ప్రభుత్వ ఉద్యోగాలకు అభ్యర్థుల ఎంపిక పూర్తి**

**5.5 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా తుది జాబితా ప్రకటన**

**దసరా పండుగలోపే నియామక పత్రాలు అందించేందుకు ఏర్పాట్లు**

**పరీక్షల తర్వాత 10 నెలల్లోనే ఫలితాలు ఇచ్చామన్న టీజీపీఎస్సీ చైర్మన్**

**అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న మెరిట్ జాబితా**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణలో గ్రూప్-2 ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది అభ్యర్థుల నిరీక్షణకు తెరపడింది. 2022 నోటిఫికేషన్‌కు సంబంధించిన 783 గ్రూప్-2 పోస్టుల తుది ఫలితాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నేడు ప్రకటించింది. ఇందులో ఒక పోస్టు భర్తీ కాలేదు. టీజీపీఎస్సీ తాజా ప్రకటనతో ఎంపికైన అభ్యర్థుల కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది.2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగిన రాత పరీక్షలకు సుమారు 2.5 లక్షల మందికి పైగా హాజరయ్యారు. ఈ ఏడాది మార్చి 11న జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసిన కమిషన్, ఆ తర్వాత ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షలు పూర్తి చేసింది. అభ్యర్థులు ఇచ్చిన ఆప్షన్లు, మెరిట్ ర్యాంకులు, రిజర్వేషన్ల ఆధారంగా తుది మెరిట్ జాబితాను రూపొందించింది. ఈ పరీక్షల్లో 600 మార్కులకు గాను అత్యధికంగా 447.08 మార్కులు నమోదైనట్లు కమిషన్ వెల్లడించింది.ఈ నోటిఫికేషన్ ద్వారా అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్, సబ్-రిజిస్ట్రార్ గ్రేడ్-, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వంటి కీలక పోస్టులను భర్తీ చేయనున్నారు. ఎంపికైన వారికి దసరా పండుగకు ముందే నియామక పత్రాలు అందజేయాలని కమిషన్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఫలితాల విడుదలపై టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లా డుతూ, పరీక్షలు నిర్వహించిన 10 నెలల వ్యవధిలోనే తుది ఫలితా లు ఇచ్చామని, గ్రూప్-1 వివాదం లేకపోయి ఉంటే ఫలితాలు మరింత తొందరగా వచ్చేవని తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితా, కట్-ఆఫ్ మార్కుల వివరాలు అధికారిక వెబ్‌సైట్ లో అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్‌తో ఫలితాలను చూసుకోవచ్చని కమిషన్ సూచించింది.

# కరూర్ తొక్కిసలాట: 40కి చేరిన మృతుల సంఖ్య..

**న్యాయస్థానం మెట్లెక్కిన విజయ్ పార్టీ**

**కరూర్ లో విజయ్ సభలో తొక్కిసలాట.. 40కి చేరిన మృతుల సంఖ్య**

**ఘటనపై స్వతంత్ర, పారదర్శక విచారణ కోరుతూ**

**మద్రాస్ హైకోర్టులో టీవీకే పిటిషన్**

**సోమవారం మధ్యాహ్నం మదురై బెంచ్ లో అత్యవసర విచారణ**

**జ్యుడీషియల్ కమిషన్ తో విచారణకు సీఎం స్టాలిన్ ఆదేశం**

**మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం ప్రకటన**

**ఇది ప్రభుత్వ వైఫల్యమేనని ప్రతిపక్ష నేత పళనిస్వామి ఆరోపణ**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తమిళనాడులో నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ నిర్వహించిన రాజకీయ సభలో జరిగిన ఘోర తొక్కిసలాట ఘటన తీవ్ర రాజకీయ, న్యాయపరమైన మలుపు తీసుకుంది. 40 మంది ప్రాణాలు బలిగొన్న ఈ విషాదంపై స్వతంత్ర, పారదర్శక విచారణ జరిపించాలని కోరుతూ స్వయంగా విజయ్ పార్టీయే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించడం గమనార్హం.ఈ ఘటనపై తమ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం మధ్యాహ్నం 2:15 గం టలకు మద్రాస్ హైకోర్టు మదురై ధర్మాసనం అత్యవసరంగా విచారి ంచనుందని టీవీకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ సి.టి.ఆర్. నిర్మల్ కుమార్ ఆదివారం మీడియాకు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ జస్టిస్ ఎం. దండపాణి నివాసంలో తమ న్యాయవాదుల బృందం అత్యవసరంగా ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు ఆయన వివరించారు. జనసందోహం నిర్వహణ, భద్రతా ఏర్పాట్లలో జవాబుదారీతనాన్ని నిర్ధారించేందుకు స్వతంత్ర విచారణ అవసరమని కోర్టుకు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. శనివారం సాయంత్రం కరూర్ లోని వేలుసామిపురంలో జరిగిన ఈ బహిరంగ సభలో తొక్కిసలాట చోటుచేసుకుంది. విజయ్ ప్రసంగాన్ని వినేందు కు వేలాదిగా జనం ఉదయం నుంచే తీవ్రమైన ఎండలో వేచి ఉన్నా రు. అయితే, సరైన ఆహారం, నీరు, వైద్య సదుపాయాలు లేకపో వడం, విజయ్ రాక ఆలస్యం కావడంతో జనం ఒక్కసారిగా వేదిక వద్దకు చొచ్చుకురావడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇరుకైన దారుల్లో తొక్కిసలాట జరిగి ఊపిరాడక, కాళ్ల కిందపడి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 9 మంది చిన్నారులు, అధికశా తం మహిళలు ఉన్నారు. మరో 60 మందికి పైగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, రిటైర్డ్ జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలో జ్యుడీషియల్ కమిషన్‌తో విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, గాయపడిన వారికి రూ.లక్ష చొప్పున పరిహారం ప్రకటించారు. అయితే, ప్రతిపక్ష నేత, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పళనిస్వామి ఇది ప్రభుత్వ భద్రతా వైఫల్యం వల్లే జరిగిందని, ఇది మానవ తప్పిదమని తీవ్రంగా ఆరోపించారు. మృతుల సంఖ్య పెరుగు తుండటం, ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో, న్యాయస్థానం జోక్యంతో ఈ ఘటనపై రాబోయే రోజుల్లో రాజకీయ వేడి మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# శాంతించిన మూసీ..

**ఎంజీబీఎస్‌లో బురద తొలగింపు పనులు వేగవంతం**

**మూసీ నదికి తగ్గిన వరద ఉధృతి**

**ఎంజీబీఎస్‌లో భారీగా పేరుకుపోయిన బురద**

**శుభ్రపరిచే పనుల్లో నిమగ్నమైన ఆర్టీసీ సిబ్బంది**

**మధ్యాహ్నం నుంచి బస్సులకు అనుమతి లభించే అవకాశం**

**ప్రత్యామ్నాయ ప్రాంతాల నుంచి కొనసాగుతున్న బస్సు సర్వీసులు**

**పికప్ పాయింట్లకు వెళ్లాలని ప్రయాణికులకు అధికారుల సూచన**

హైదరాబాద్ నగరానికి ఊరట లభించింది. మూసీ నదికి వరద ఉధృతి తగ్గడంతో నగరంలోని కీలకమైన మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటోంది. వరద నీరు వెనక్కి వెళ్లినప్పటికీ, బస్ స్టేషన్ ప్రాంగణంలో భారీగా బురద పేరుకుపోయింది. దీంతో ఆర్టీసీ అధికారులు పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేశారు.ముఖ్యంగా ఎంజీబీఎస్‌కు వచ్చే దారిలోని శివాజీ బ్రిడ్జి వద్ద, బస్ స్టేషన్‌లోని 56, 58, 60 నంబర్ ప్లాట్‌ఫారాల వద్ద బురద పేరుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, ఆర్టీసీ సిబ్బంది యుద్ధప్రాతిపదికన శుభ్రపరిచే పనులను చేపట్టారు. బురదను పూర్తిగా తొలగించిన తర్వాత ఈరోజు మధ్యాహ్నం నుంచి బస్సు లను తిరిగి ఎంజీబీఎస్‌లోకి అనుమతించే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు.ప్రస్తుతానికి జిల్లాలకు వెళ్లే బస్సు సర్వీసులను నగరంలోని ఇతర ప్రాంతాల నుంచి నడుపుతున్నారు. ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు వెళ్లేందుకు ఆరాంఘర్, ఎల్బీనగర్, ఉప్పల్, జేబీఎస్ వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక పికప్ పాయింట్లకు చేరుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో టికెట్లు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు కూడా ఈ తాత్కాలిక పికప్ పాయింట్ల నుంచే బస్సులు ఎక్కాలని స్పష్టం చేశారు.

# పదేళ్లు సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా..:

## భవిష్యత్తుకు పునాదులు..

## నిజాం కాలంలో సికింద్రాబాద్ అభివృద్ధి

## గతం నుంచి భవిష్యత్‌కు పునాదులు

## ఓ మంచి ఆలోచనతో ఈ అభివృద్ధి కార్యక్రమం

## సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఫ్యూచర్ సిటీపై కొందరూ కావాలనే రాజకీయం చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ అంటూ విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనకు ఇక్కడ భూములు ఉన్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భవిష్యత్ తరాల కోసమే ఫ్యూచర్ సిటీ నిర్మాణమని ఉద్ఘాటించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ భవనం, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్-1 నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమం ఇవాళ (ఆదివారం) జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

### భవిష్యత్తుకు పునాదులు..

ముందుతరాల కోసం చంద్రబాబు, వైఎస్సార్ ఆలోచించారని నొక్కిచెప్పారు. అందువల్లే హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, వచ్చాయని గుర్తుచేశారు. గతం నుంచి భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సూచించారు. ఓ మంచి ఆలోచనతో ఈ అభివృద్ధి కా ర్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పుకొచ్చారు. ఇంకెన్నాళ్లు విదేశాల గురించి మాట్లాడుకుంటాం..? అని ప్రశ్నించారు. పదేళ్ల సమయం ఇవ్వండి.. న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

### నిజాం కాలంలో సికింద్రాబాద్ అభివృద్ధి

'మంచి సంకల్పంతో తలపెట్టిన ఈ భారత్ ఫ్యూచర్ సిటీ ప్రారంభోత్సవానికి వరుణదేవుడు కూడా సహకరించాడు. ఆనాడు కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరానికి అంకురార్పణ చేశారు. నిజాం కాలంలో సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేశారు. ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్, సిలికాన్ వ్యాలీ అభివృద్ధి జరిగింది. గతం నుంచి మనం నేర్చుకోవలసింది ఎంతో ఉంది. మన భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ నగరాలు భారత్ ఫ్యూచర్ సిటీ గురించి చర్చించుకునేలా నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. ఒక గొప్ప నగరాన్ని నిర్మించడానికి ఉండాల్సిన అర్హతలన్నీ భారత్ ఫ్యూచర్ సిటీకి ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో పోర్టు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. ఫ్యూచర్ సిటీ నుంచి మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ హైవేలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేసుకోబోతున్నాం. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయబోతున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

### మా లక్ష్యం ఇదే..

'రాబోయే పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ భారత్ ఫ్యూచర్ సిటీలో ఉండాలన్నదే మా లక్ష్యం. ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఇందుకు మీ అందరి సహకారం ఉండాలి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరించుకుందాం. ప్రభుత్వం ఉదారంగా మిమ్మల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉంది. నేను కూర్చుని మీ సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నా. రాజకీయ పార్టీల ఉచ్చులో పడి కోర్టులకు వెళ్లి నష్టపోవద్దు. తక్షణమే మీ సమస్యలను పరిష్కరించాలని మా అధికారులను ఆదేశిస్తున్నాను. అందరికీ న్యాయం చేయాలనేదే మా ప్రయత్నం. డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ భవనం, స్కిల్ యూనివర్సిటీని పూర్తి చేస్తాం. అప్పుడు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తాం. ప్రపంచంలో ఎవరూ ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలోనే కూర్చుని మాట్లాడుతా. ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తా. సింగరేణి కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఇక్కడ పది ఎకరాలు కేటాయించాలని మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబుకు సూచన చేస్తున్నాను. 2026 డిసెంబర్‌లోగా ఆ కార్యాలయ నిర్మాణం పూర్తిచేసుకునేలా చూడాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారత్ వంటి దేశాలు మాతో మాట్లాడేటప్పుడు నోరు జాగ్రత్త: అమెరికా మంత్రి వార్నింగ్

## అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హోవార్డ్ లుట్నిక్ సంచలన వ్యాఖ్యలు

## అమెరికా మార్కెట్‌ను భారత్ దుర్వినియోగం చేస్తోందని ఆరోపణ

## రష్యా నుంచి చమురు కొనుగోలుపై తీవ్ర అభ్యంతరం

## విధానాలు మార్చుకోకపోతే పరిణామాలు తప్పవని వార్నింగ్

## ట్రంప్ అధికారంలోకి వస్తే



### వాణిజ్య ఉద్రిక్తతలు పెరిగే సూచనలు

అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్ భారత్‌ను ఉద్దేశించి తీవ్రమైన హెచ్చరికలు చేశారు. "మా గురించి మాట్లాడేటప్పుడు భారత్, బ్రెజిల్ వంటి దేశాలు చాలా జాగ్రత్తగా ఉండాలి" అని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు మళ్లీ రాజుకునేలా ఉన్నాయి.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన లుట్నిక్, అమెరికా మార్కెట్‌ను భారత్ తన స్వప్రయోజనాల కోసం వాడుకుంటోందని ఆరోపించారు. "భారత్ వెంటనే తన మార్కెట్లను పూర్తిగా అందుబాటులో ఉంచాలి. అమెరికా ప్రయోజనాలకు నష్టం కలిగించే విధానాలను తక్షణమే విరమించుకోవాలి. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని ఆయన హెచ్చరించారు. స్విట్జర్లాండ్, బ్రెజిల్‌తో పాటు భారత్‌ను కూడా అమెరికా 'సరిచేయాల్సిన' దేశాల జాబితాలో చేర్చడం గమనార్హం.రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత భారత్.. రష్యా నుంచి రాయితీపై ముడి చమురు దిగుమతులను భారీగా పెంచడాన్ని కూడా లుట్నిక్ తీవ్రంగా తప్పుబట్టారు. ఇది అమెరికా విధానాలకు పూర్తిగా విరుద్ధమని ఆయన అన్నారు. ఇప్పటికైనా భారత్ ఎవరి పక్షాన నిలబడాలో స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, లేకపోతే భవిష్యత్తులో వాణిజ్య ఒప్పందాలపై దాని ప్రభావం పడుతుందని పరోక్షంగా సూచించారు.లుట్నిక్ వ్యాఖ్యలు ట్రంప్ అనుసరించే 'అమెరికా ఫస్ట్' విధానాలకు అద్దం పడుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం ఇంకా అధికారికంగా స్పందించలేదు.

# జూబ్లీహిల్స్‌లో కేటీఆర్ కొత్త అస్త్రం..

## ఇంటింటికీ 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ వినూత్న ప్రచారం

## కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులకు బదులుగా 'బాకీ కార్డులు' పంపిణీ

## ఇంటింటికీ తిరిగి కార్డులు పంచుతున్న కేటీఆర్

## నెరవేర్చని హామీలతో ప్రజలకు కాంగ్రెస్ బాకీపడిందని విమర్శ

## ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపు

### ప్రభుత్వ పాలనపై తీవ్ర స్థాయిలో ఫైర్

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో అధికార కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పంపిణీ చేసిన 'గ్యారెంటీ కార్డుల'కు బదులుగా.. ఇప్పుడు బీఆర్ఎస్ 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పేరుతో ప్రజల్లోకి వెళుతోంది. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం స్వయంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఇంటింటికీ తిరిగి ఈ కార్డులను పంపిణీ చేశారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట, సమతా కాలనీలలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఇతర నేతలతో కలిసి కేటీఆర్ విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను గుర్తుచేసేందుకే ఈ ప్రచారం చేపట్టామని కేటీఆర్ తెలిపారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలను కోరారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీలను 700 రోజులు గడిచినా కాంగ్రెస్ పట్టించుకోలేదని తీవ్రంగా విమర్శించారు. "మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న పథకం కింద ప్రతి మహిళకు ప్రభుత్వం రూ. 55,000 బాకీ పడింది. అలాగే, వృద్ధులకు రూ. 4,000 పింఛను పథకం కింద ఒక్కొక్కరికి రూ. 44,000 అప్పు ఉంది. ఈ అప్పులన్నింటినీ గుర్తు చేయడానికే ఈ బాకీ కార్డుల ఉద్యమం" అని వివరించారు.పర్యటనలో భాగంగా స్థానికులు తమ సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పారిశుద్ధ్యం లోపించిందని, చెత్త పేరుకుపోతోందని, మురుగునీరు నిలిచిపోతోందని, కరెంట్ కోతల వల్ల ఇన్వర్టర్లు కొనుక్కోవాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నాయి. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు.అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ పాలన తీరుపై విరుచుకుపడ్డారు. "ప్రస్తుత నగరం వరదల్లో మునిగిపోతుంటే, ప్రజలు దోమలతో బాధపడుతుంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు" అని ఆయన ఎద్దేవా చేశారు. నిధుల కొరతపై మహబూబ్‌నగర్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేలే స్వయంగా ఆందోళన వ్యక్తం చేయడమే వారి పాలనకు నిదర్శనమని అన్నారు. దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అర్ధాంగి సునీతను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.



# నిధుల్లేక నీరసం

## ముందుకు సాగని సాగునీటి ప్రాజెక్టుల పనులు ఐదేళ్లలో కేటాయింపులు ఘనం..ఖర్చు స్వల్పమే

పూర్తి చేస్తామని చెప్పిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక సాగునీటి ప్రాజెక్టులన్నిటినీ అటకెక్కించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం నుండి కరువు ప్రాంతాలకు జలకళను పంచే హంద్రీనీవా సుజల స్రవంతి, గాలేరు నగరి స్రవంతి, రాయలసీమ ఎత్తిపోతల పథకం, వెలిగొండ ప్రాజెక్టు, పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఇలా ప్రతి ప్రాజెక్టు నిర్మాణం ఈ ఐదేళ్లకాలంలో నిధుల్లేక నీరసించిపోయాయి. బడ్జెట్ కేటాయింపుల్లో రూ.61,573 కోట్లు చూపినా.. రూ.33 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు లెక్కలు తెలుపుతున్నాయి. తాము అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇచ్చి ప్రాజెక్టును సత్వరం పూర్తి చేస్తామని చెప్పినప్పటికీ చేసింది లేదు. పునరావాసానికి నిధులివ్వలేదు. 2019 నాటికి పూర్తి చేస్తామని టిడిపి ప్రభుత్వం చెబితే, 2021 నాటికి పూర్తి చేస్తామని వైసిపి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు చేసినా.. 2026 నాటికి గానీ మొదటి దశ పనులు పూర్తికావని కేంద్ర ప్రభుత్వం ఏకంగా పార్లమెంటులో ప్రకటన చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పోలవరం ప్రాజెక్టును అటకెక్కించి నట్లే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన ప్రాజెక్టులన్నింటినీ నిలిపేసింది. అలాగే వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి రెండు టన్నెల్ నిర్మాణాలు పూర్తయినా పునరావాసానికి సంబంధించి భూసేకరణ కోసం రూ.1,100 కోట్లు చెల్లించక పోవడంతో నీరు ఎప్పుడు వస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజె క్టును అటకెక్కించేశారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి రెండో దశ విస్తరణ పనులను ప్రారంభించ కుండా కాంట్రాక్టరు మొండికేశారు. పనులు చేస్తే బిల్లులు రావనే కారణంతో చాలా పనులకు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు పనులు చేయని పరిస్థితి వుంది. కొత్త ప్రాజెక్టులను అటకెక్కిం చడమే కాదు..



: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రభుత్వం విస్మరించింది. తమ పార్టీ అధికారంలోకి రాగానే ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను నిధులివ్వని కేంద్రాన్ని నిలదీసింది లేదు. రెండు దశలుగా నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం మొదటి దశకు సంబంధించి 41.15 మీటర్ల వరకూ వుండే పునరావాసానికి కూడా వున్న ప్రాజెక్టుల నిర్వహణకు నిధులివ్వలేదు. అలాగే పులిచింతల ప్రాజెక్టు, పించా డ్యామ్, అన్నమయ్య, గుండ్లకమ్మ తదితర ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి. సాగునీటి ప్రాజెక్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబు కోరుకునే రాష్ట్ర ప్రయోజనాల్లో స్టీల్‌ప్లాంట్ స్థానం ఎక్కడ ?

### ఉక్కు ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి చూడలేదెందుకు !

### నామమాత్రంగానే రాష్ట్ర ప్రభుత్వ స్పందన

### విశాఖ కార్మికులు, ప్రజల్లో నడుస్తోన్న చర్చ

రాష్ట్ర విస్తృత ప్రయోజనాలు, ప్రజల భవిష్యత్తు కోసమే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుందని ప్రకటించిన చంద్రబాబుకు మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్ గుర్తుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు తర్వాత వెంటనే వినపడేది వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రక్షణ అన్నది ఆ పార్టీ నాయకులు సైతం చటుక్కున చెబుతారు. కేంద్రంలోని మోడీ సర్కారు మూడేళ్ల క్రితం విశాఖ స్టీల్‌ప్లాంట్ వంద శాతం వ్యూహాత్మక అమ్మకం చేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించలేదు. ఇటీవల కేంద్రంలోని బిజెపితో పొత్తు పెట్టుకున్నప్పుడు సైతం టిడిపి, జనసేన అధినేతలు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపుతామని చెప్పకపోవడం ఏ ప్రయోజనాల కోసం వీరు బిజెపితో కలిశారు? అన్న ప్రశ్న రాష్ట్రంలోని కార్మికులే కాదు అన్ని తరగతుల నుంచి వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, అధికార వైసిపి నామ్‌కేవాస్తేగా ఒక తీర్మానం చేసిందే తప్ప, ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా కేంద్రాన్ని నిలేసింది లేదు. వారి తీరు అలా ఉంటే, వీరి తీరు ఇలా ఉంది.

## కనీసం ఆ సభలోనైనా ప్రకటన వస్తుందని

చిలకలూరిపేటలో ఇటీవల జరిగిన బిజెపి, టిడిపి, జనసేన (కూటమి) సభకు దేశ ప్రధానమంత్రి మోడీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన ద్వారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ 'స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ జరగదు' అన్న ప్రకటన చేయిస్తారన్న ఆశతో కార్మికులు చూశారు. కానీ, సభ అంతా పూర్తయినా స్టీల్‌ప్లాంట్ ఊసే లేకపోవడం ప్రజలను తీవ్ర మనస్తాపానికి గురిచేసింది. మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు కుట్రలు కొనసాగిస్తుండడంతో పాటు సొంత గనులు ఇవ్వకుండా ప్లాంట్‌ను ఎండగట్టేసింది. బ్లాస్ట్ ఫర్నేస్-3లోకి జిందాల్‌ను




తీసుకొచ్చేసింది. పలు విభాగాలను ముక్కలు ముక్కలు చేసి ప్రయివేట్ వారికి ఇచ్చేయాలన్న కుట్రలు బిజెపి చేస్తూనే ఉంది.

## ఎందుకు పర్యటించడం లేదు ?

వైజాగ్ స్టీల్‌ను రక్షించుకోవడానికి 1144 రోజులు పోరాటం కొనసాగుతున్నా ఏనాడూ ప్లాంట్ పర్యటనకు చంద్రబాబు రాలేదు. కార్మికులను కలవడంగానీ, వారి పోరాటానికి మద్దతు ప్రకటించడంగానీ చేయలేదు. ఇది స్టీల్‌ప్లాంట్ కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. కేంద్రం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలని నిర్ణయిస్తే ఆ పార్టీతో మీరెలా పొత్తుపెట్టుకున్నారంటూ ఉక్కులో టిఎన్‌టియుసి నేతలను మిగతా కార్మికులు ప్రశ్నిస్తుండడంతో వారి నోట సమాధానం రావడం లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ వద్ద లేదా రాష్ట్రంలో ఎక్కడ సభ నిర్వహించినా వైసిపి కబంధ హస్తాల్లో రాష్ట్రం చిక్కుకుందంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ అన్నారే తప్ప, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ సరైంది కాదని ప్రకటించలేదు. టిడిపి నాయకుడు పల్లా శ్రీనివాసరావు (గాజువాక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి) దీక్ష చేసినప్పుడు సైతం ఆయనను పరామర్శించడానికి రాలేదంటే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకించే ఉద్దేశం చంద్రబాబుకు లేదని స్పష్టమవుతోంది.

## నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపక్షాల ఆందోళనతో నిలవలేదా ?

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ప్రజలు, కార్మికులు చేస్తోన్న పోరాటాలు ఆయా రాష్ట్రాల్లోని అధికార పక్షం లేదా ప్రతిపక్షం కలిసి వస్తే విజయం అవుతాయి. దీనికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాటం తాజా ఉదాహరణ. ఈ ఫ్యాక్టరీని బిజెపి ప్రయివేటీకరణకు పెట్టిన సందర్భంగా అక్కడి ప్రతిపక్షాలు పోరాడి నిలుపుదల చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ బిజెపి నిర్ణయాన్ని గట్టిగా వ్యతిరేకించడం లేదు. 2024 ఎన్నికల్లో అధికారం కోసం ఆశిస్తోన్న టిడిపి, ఈ రాష్ట్ర జనహితం, భవిష్యత్తు కోసం దేనికైనా సిద్ధం అని చెప్పుకుంటున్న జనసేన కూడా బిజెపికి వంతపాడుతూ వస్తున్నాయి. బిజెపితో పొత్తు జనహితమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతున్నప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జనహితం కాదా? అనేది చెప్పాలి.

# 'కొల్లేరు'పై కల్లబొల్లి మాటలు !

## ప్రజలను మోసగిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు

: కొల్లేరు ప్రజలను మరోసారి మోసగించేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు సిద్ధమయ్యాయి. ఓట్ల కోసం నిస్సిగ్గుగా మాయమాటలు చెబుతున్నాయి. కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని, అక్కడి ప్రజలను ఆదుకుంటామని చెప్పి మళ్లీ హామీలు గుప్పిస్తున్నాయి. కొల్లేరు ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపకుండా వంచించడంలో ప్రధాన ముద్దాయి బిజెపినే. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీకి కాంటూరు కుదింపు ఏమంత కష్టం కాదు. మాతోనే కొల్లేరు సమస్య పరిష్కారమంటూ కైకలూరు బిజెపి అభ్యర్థి మళ్లీ చెప్తుండడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొల్లేరు ప్రాంతం 77 వేల ఎకరాల్లో విస్తరించి ఉంది. కొల్లేరులో బెడ్, బెల్ట్ గ్రామాలు 120కుపైగా ఉన్నాయి. ఈ గ్రామాల్లోని లక్షలాది మంది ప్రజలు కొల్లేరుపై ఆధారపడి జీవిస్తున్నారు. కొల్లేరులో సంప్రదాయ పద్ధతిలో రైతులు వరి సాగు చేసేవారు. జలగం వెంగళరావు ప్రభుత్వ హయాంలో కొల్లేరు గ్రామాల్లో సొసైటీలు ఏర్పాటు చేసి భూములను పంపిణీ చేశారు. భూములు చేపల చెరువులకు అనుకూలంగా ఉంటాయంటూ ప్రభుత్వమే బలవంతంగా చేపల చెరువులు తవ్వించింది. అయితే, 2005లో ఆపరేషన్ కొల్లేరు పేరుతో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కొల్లేరులోని చేపల చెరువులన్నింటినీ బాంబులు పెట్టి ధ్వంసం చేశారు. కొల్లేరు భూములనే కాకుండా దాదాపు పది వేల ఎకరాల్లోని పట్టా భూముల్లోని చెరువులను ధ్వంసం చేయడంతో అప్పటి నుంచి కొల్లేరు ప్రజల బతుకులు దుర్భరంగా మారాయి. ఉపాధి లేక కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలకు వలస వెళ్లి బతుకులు నెట్టుకొస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో టిడిపి, బిజెపి కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయి. భీమవరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని అభ్యర్థిగా ఉన్న మోడీ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని హామీ ఇచ్చారు. దీంతో, కైకలూరు ఎమ్మెల్యేగా బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌ను ప్రజలు గెలిపించారు. సర్వేల పేరుతో హడావుడి చేయడం తప్ప, కొల్లేరు ప్రజలకిచ్చిన మాటను నిలుపుకోలేదు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రంలోని టిడిపి, బిజెపి ప్రభుత్వం అప్పట్లో చేతులు దులుపుకుంది. ధ్వంసం చేసిన పట్టా భూములను రైతులకు అప్పగించలేదు. అధికారులు, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నా బాధిత ప్రజలకు నేటికీ న్యాయం జరగలేదు.

### ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో వైసిపి వెన్నుపోటు !

2019 ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే కొల్లేరు ప్రజలకు న్యాయం చేస్తామంటూ వైసిపి హామీ ఇచ్చింది. అయితే, అధికారంలోకి వచ్చాక మూడో కాంటూరు కుదింపుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోయింది. కొల్లేరును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీనీ గాలికొదిలేసింది. మూడో కాంటూరుకు కుదింపును పక్కనపెట్టి ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో కొల్లేరు ప్రజలకు వెన్నుపోటు పొడించేందుకు సిద్ధమైంది. కొల్లేరును పదో కాంటూరు వరకూ విస్తరించేందుకు ఏరియల్ సర్వే నిర్వహించడంతోపాటు మండల కేంద్రాల్లో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసింది. దాదాపు మరో 80కుపైగా గ్రామాలను ఎకోసెన్సిటివ్ జోన్‌లోకి చేర్చేందుకు ప్రణాళికలు రూపొందించింది. ప్రజలు వ్యతిరేకిస్తున్నా పట్టించుకోలేదు.

### మళ్లీ ఓట్ల కోసం మోసపూరిత మాటలు

ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్నాయి. పొత్తులో భాగంగా కైకలూరులో బిజెపి పోటీ చేస్తోంది. 2014లో గెలుపొందిన కామినేని శ్రీనివాస్‌కే మరోసారి టికెట్ దక్కింది. అప్పుడు ఐదేళ్లపాటు కొల్లేరు ప్రజలను మోసగించిన బిజెపి అభ్యర్థి%ూ% కొల్లేరు సమస్య మాతోనే పరిష్కారమంటూ ఇప్పుడు మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. వైసిపి, టిడిపి కూడా కొల్లేరు ప్రజలను మరోసారి మాటమాటలతో మభ్యపెట్టాలని చూస్తున్నాయి. ఈ పార్టీల తీరును నిశితంగా గమనిస్తున్న కొల్లేరు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని అంటున్నారు.




అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# మూసీ విశ్వరూపం! -

ఈ నగరానికి ఏమయ్యింది...ఎందుకిలా వణుకుతోంది. హైదరాబాద్ పరిస్థితి ఇంత దారుణంగా తయారు కావడానికి కారణం ఎవరు. మూసీ ఉప్పొంగడంతో కాలనీలు అన్నీ నీట మునిగాయి. మూసీ పరివాహకం ఉప్పొంగి ప్రవహిస్తోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ వద్ద మూసీ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. మూసీలో నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి భారీగా వరద చేరింది. బస్టాండ్ పరిసర ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. దీంతో ఇక్కడి నుంచి బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. శుక్రవారం కురిసిన వర్షానికి ముసారాంబాగ్, చాదర్‌ఘాట్ వంతెనలపై నుంచి మూసీ ఉప్పొంగి ప్రవహిస్తోంది. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఇకపోతే నిరంతరాయంగా మూసీ ప్రవహిస్తే హైదరాబాద్‌కు కళ వస్తుంది. నగరం మధ్యలో నది ప్రవహిస్తే ఎంత సుందరంగా ఉంటుందో ఇప్పుడు కళ్లకు కనిపిస్తోంది. వరుసగా కొన్నిరోజుల నుంచి కురుస్తున్న వానల కారణంగా మూసీ ఉప్పొంగుతోంది. ఇప్పుడే హైడ్రా ఎందుకన్న చర్చ జరగాలి. మూసీ ప్రక్షాళన ఎందుకన్న చర్చ జరగాలి.ఎక్కడిక్కడ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో నాలాలు ఉప్పొంగు తున్నాయి. హైదరాబాద్ రోడ్లు వాగులను తలపిస్తున్నాయి.

ఇప్పుడు మూసీ ఉధృతితో చుట్టుపక్కల ఆక్రమణలు కొట్టుకు పోయాయి. హైడ్రా దాడులతో అనేక మంచి పనులు జరిగాయి. ఆక్రమణల చెరవీడుతోంది. బతుకమ్మకుంట కొంతయినా కళ సంతరించుకుంది. నాలాలపై ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ వ్యవస్థను బాగుచేయాల్సి ఉంది. హైడ్రా ఎంతగా దూకుడు ప్రదర్శిస్తే ప్రభుత్వంపై అంతగా వ్యతిరేకత వస్తుందన్న భావనలో బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఉన్నాయి. అందుకే పేదలకు మద్దతుగా మాట్లాడుతున్నాయి. అగ్గి రాజేసేలా మాట్లాడుతున్నాయి. ఎక్కడ లేని మొసలి కన్నీరు కారుస్తున్నాయి. ప్రజలు తిరుగుబాటు చేయాలని కోరుకుంటున్నాయి. ఆక్రమణలు కూల్చాల్సిందే అని ఆనాడు కెసిఆర్ గట్టిగానే అన్నారు. దీనికి సమాధానం చెప్పాలని మరోవైపు కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మొత్తంగా ఎవరికి వారు రాజకీయ కోణంలో తమకు లాభమా కాదా అనన ధోరణిలో మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో దశాబ్దాలుగా మూసీ ఆక్రమణలు జరిగాయి. ఓ నది కాస్తా.. చిన్న మురికి కాలువగా మారిపోయింది. ఇప్పుడు అది ఎలా ఉండేదో తాజా వరదలతో స్పష్టంగా తెలుస్తోంది. మూసీ ప్రవాహంతో అందులో ఉన్న వారు బయటకు రాక తప్పలేదు. అక్కడి నిర్వాసితులకు నష్టపరిహారం...పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. అయినా అక్కడ కూల్చివేతల వల్ల జరిగే నెగెటివ్ ప్రచారం అంతా ఇంతా కాదు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అయితే అందరికన్నా బిఆర్ఎస్ రాజకీయ లబ్ది పొందేలా చూస్తున్నది. వివిధ అంశాలపై ఎదురుదాడి చేయడం ద్వారా తమపై వచ్చిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హైడ్రాతో రేవంత్‌రెడ్డికి చెడ్డపేరు వస్తుందని, అది తమకు కలసి వస్తుందని భావిస్తోంది. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఇప్పుడు విపక్ష బీఆర్ఎస్ ఏకపక్ష దాడి చేస్తోంది. కూల్చివేతల కారణంగా ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే స్థాయికి వచ్చారని అంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో ఏ మాత్రం తగ్గడం లేదు. తదుపరి మూసీ పరివాహక ప్రాంతాన్ని టార్గెట్ గా పెట్టుకుంది. అయితే చాలా కాలంగా మూసీని ఆక్రమించుకుని ఉంటున్నారు కాబట్టి వరదలు వస్తే ఏమిటో ఇప్పుడు తెలిసి వస్తోంది. విపక్షాలు రాజకీయం చేయకుండా మూసీ ప్రవాహాలను చూడాలి. మూసారాం బాగ్ బ్రిడ్జి మూసేసారు. చాదర్‌ఘాట్ బ్రిడ్జి మూసేసారు. మూసీ ఉప్పొంగడంతో పలుచోట్ల రాకపోకలునిలిచి పోయాయి. అందుకే హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల ఉపయోగం ఏమిటో ప్రజలకు ఖచ్చితంగా తెలుసని ధీమాగా ఉన్నారు. నిజంగా మూసీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి.. అనుకున్న విధంగా ప్రాజెక్టును పట్టాలెక్కిస్తే.. రివర్ సిటీగా హైదరాబాద్ మారిపోతుంది. బ్యూటిఫుల్ లుక్ వస్తుంది.



చెరువులు, నాలాల ఆక్రమణలు లేకపోతే.. ఎంత వర్షం పడినా ముంపు ఉండదు. ఐదేళ్ల కిందట హైదరాబాద్‌లో అతి భారీ వర్షం కురిసింది. ఎంత అంటే.. ఎప్పుడూ నీళ్లు చూడని రోడ్లు కూడా నదుల్లా పారాయి. పదుల సంఖ్యలో జనం కొట్టుకుపోయారు. హైదరాబాద్‌లోని సగం ఇళ్లు నీట మునిగాయి. అంత వరద వందేళ్లలో రాలేదని అప్పటి ప్రభుత్వం చెప్పింది. నాలాలు కబ్జాకు గురయ్యాయని.. చెరువుల్ని కబ్జా చేశారని అన్నింటినీ క్లియర్ చేసి..మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తామని ప్రకటించారు. ఇప్పుడు అంతకుమించి వర్షం పడింది. మూసీ గర్జిస్తోంది. హైదరాబాద్ అంతటా రోడ్లు వాగుల్లా మారుతున్నాయి. గతేడాది వరదల కారణంగా ఖమ్మం, విజయవాడ ప్రజలు ఎంతగా నష్టపోయారో చూశాం. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసుకోవాలి. ఖచ్చితంగా చెరువుల్ని.. నాలాల్ని.. కాపాడుకోవాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి మద్దతు లభిస్తోంది. మూసీ విషయంలో నిరుపేదలకు ప్రత్యామ్నాయం చూపించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది కాబట్టి.. అక్కడా వ్యతిరేకత రాదని.. వచ్చినా మిగతా ప్రజల మద్దతు ఎక్కువ ఉంటుందని భావిస్తున్నారు. ఈ వరదలతో అయినా మూసీ ఆక్రమణదారులు కళ్లు తెరవాలి. మూసీని వదిలి బయటకు రావాలి.

## కోస్తాంధ్రకు వాయుగుండం

### పలు జిల్లాలకు వర్ష హెచ్చరిక
### మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరిక

**విశాఖపట్నం,**

వాయవ్య, మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం.. పశ్చిమ దిశగా కదిలి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారి తెలిపారు. శనివారం ఉదయానికి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర మధ్య తీరం దాటే అవకాశం ఉన్నట్లు- చెప్పారు. దీని ప్రభావంతో రానున్న ఐదు రోజుల్లో ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరోవైపు రానున్న 24 గంటల్లో కోస్తా జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి, ఏలూరు, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. అల్లూరి, కాకినాడ, పశ్చిమగోదావరి, కోనసీమ, కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వాయుగుండం ప్రభావంతో కోస్తా తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. ఐదు రోజుల పాటు- మత్స్యకారులు వేటకు వెళ్ల వద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కృష్ణపట్నం ఓడరేవు మినహా మిగతా అన్ని ఓడరేవుల్లోనూ మూడో నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. తీరం వెంబడి 50 నుంచి 60 కిమీ గరిష్ఠ వేగంతో ఈదురుగాలు వీస్తుండగా.. సముద్రం అలజడిగా మారింది. వాయుగుండం ప్రభావంతో రాగల 48 గంటలు ఉత్తర, దక్షిణ కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవనున్నాయి. నెల్లూరు, తిరుపతి మినహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ విస్తారంగా వర్షాలు కురుస్తాయని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం చెప్పింది. ఇప్పటికే వాయుగుండం ప్రభావం ఉత్తరాంధ్ర మీద మొదలైంది. ఉత్తర, దక్షిణ కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవనున్నాయి. ఐదు రోజులు పాటు- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు.

## ఓజి సినిమా టిక్కెట్ ధరల పెంపు వీల్లేదు

**హైదరాబాద్,**

పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన 'ఓజీ' మూవీ టికెట్ ధరల పెంపుపై తెలంగాణ హైకోర్టు షాక్ ఇచ్చింది. టిక్కెట్ ధలు పెంచేందుకు నిరాకరించింది.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ఓజీ సినిమాకు తెలంగాణ హైకోర్టు మరోసారి షాకిచ్చింది. రివ్యూ తర్వాత కూడా పెంపునకు న్యాయస్థానం అంగీకరించలేదు. 'ఓజీ' బెనిఫిట్ షోలకు, ఆ సినిమా టికెట్ రేట్లను పెంచుకునేందుకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ గతంలో హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులే కొనసాగుతాయని స్పష్టం చేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులే అక్టోబర్ 9వ తేదీ వరకు కొనసాగుతాయని హైకోర్టు స్పష్టం చేసింది. టికెట్ రేట్లు- ఎందుకు పెంచాలని అనుకున్నారో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను అక్టోబర్ 9వ తేదీకి వాయిదా వేసింది. ఓజీ సినిమా టికెట్ల ధరల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను ఇప్పటికే హైకోర్టు సింగిల్ బెంచ్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై ఇటీ-వల విచారణ జరిపిన సింగిల్ బెంచ్.. 'ఓజీ' బెనిఫిట్ షోల ద్వారా వచ్చే రాబడిని వీధి పిల్లలు, అనాథల సంక్షేమం కోసం ఖర్చు చేస్తారా? అని నిలదీసింది. 'ఓజీ' బెనిఫిట్ షోలను, ఆ సినిమా టికెట్ రేట్ల పెంపుదలను నిలిపివేస్తున్నట్టు- ప్రకటించింది. 'ఓజీ' సినిమా టికెట్లను 18 ఏండ్లలోపు వారికి విక్రయించ కుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శి, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌తోపాటు- 'ఓజీ' చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్‌కు నోటీ-సులు జారీచేస్తూ.. తదుపరి విచారణను అక్టోబర్ 9కి వాయిదా వేసింది. ఈ మేరకు జస్టిస్ ఎన్‌వీ శ్రవణ్ కుమార్ బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. 'ఓజీ' బెనిఫిట్ షోలకు, ఆ సినిమా టికెట్ రేట్ల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడాన్ని సవాలు చేస్తూ హైదరాబాద్‌కు చెందిన బీ మల్లేశ్ యాదవ్ పిటిషన్ దాఖలు చేయడంతో హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. 'ఓజీ' యూనిట్ తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. రివ్యూ పిటిషన్‌పై ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు.. టికెట్ ధరలు పెంచడానికి వీల్లేదని స్పష్టం చేసింది.

## లద్దాఖ్‌లో అల్లర్ల ప్రమేయం

### పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ అరెస్టు

**లేహ్,**

లద్దాఖ్‌లో చోటు చేసుకున్న అల్లర్లకు కారకుడిగా భావిస్తున్న పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. రెండు రోజుల క్రితం వాంగ్‌చుక్ ప్రకటనలతోనే లేహ్‌లో హింసాత్మక ఘటనలు జరిగాయని కేంద్రం ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనల్లో నలుగురు మృతి చెందగా, సుమారు 90 మందికిపైగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే అతడిని పోలీసులు అరెస్టు చేశారు. లద్దాఖ్‌లో కొంతకాలంగా రాష్ట్ర హోదా కోసం జరుగుతున్న ఆందోళనలు హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష పాలనను అక్కడి ప్రజలు మూడేళ్లుగా నిరసిస్తున్నారు. తమ భూమి, సంస్కృతి, వనరుల పరిరక్షణ కోసం రాజ్యాంగ భద్రత ఉండాలని కోరుతున్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర హోదా కోసం పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ రెండువారాలుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. లద్దాఖ్‌ను ఆరో షెడ్యూల్ కింద చేర్చాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో కొద్ది రోజులుగా ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణల్లో నలుగురు మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. దీంతో ఈ పరిస్థితికి వాంగ్‌చుక్ రెచ్చగొట్టే వ్యాఖ్యలే కారణమని హోంమంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. 24 గంటలు తిరగకముందే ఆయనకు చెందిన స్వచ్ఛంద సంస్థ 'ది స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూమెంట్ ఆఫ్ లద్దాఖ్'కు పై చర్యలు చేపట్టింది. ఎన్జీవో పనితీరులో తీవ్రమైన ఆర్థిక అక్రమాలు, విదేశీ నిధుల నియంత్రణ చట్టం నిబంధనలను ఉల్లంఘన వంటి కారణాలతో లైసెన్స్‌ను రద్దు చేసింది. కాగా హోంమంత్రిత్వ శాఖ లద్దాఖ్ ఆందోళనకు మూలకారణంగా తన పేరు ప్రస్తావించడాన్ని గురువారం వాంగ్‌చుక్ తప్పుబట్టారు. అసలు సమస్యను పక్కనపెట్టిన తనను బలిపశువును చేశారని ఆరోపించారు. ఇది ఎంతమాత్రం తెలివైన నిర్ణయం కాదన్నారు. ఈ నేపథ్యంలో ఆయనను అరెస్టు చేయడం గమనార్హం.

## అనంత వర్సిటీలో అక్రమాలపై కమిటీ

### ఆంధ్రా వర్సిటీ విషయంలో
### ఆందోళన సరికాదా
### అసెంబ్లీలో మంత్రి లోకేశ్ వెల్లడి

**అమరావతి,**

అనంతపురం శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీలో 2019-24 నడుమ జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ శాసనసభలో తెలిపారు. కంప్యూటర్ల కొనుగోలులో దుర్వినియోగం, యూనివర్సిటీ- వాహనాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు, నియామకాలు, రిక్రూట్‌మెంట్‌లో రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడంపై కమిటీ వేస్తామన్నారు. వంద రోజుల్లో నివేదిక తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభ్యులు ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ... పారదర్శకంగా విశ్వవిద్యాలయాలు నడిపించాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఉందని తెలిపారు. గురువారం ఆంధ్రా యూనివర్సిటీలో ఒక విద్యార్థి ఫిట్స్‌తో చనిపోయారని.. దీనిపై కొన్ని విద్యార్థి సంఘాలు ఆందోళన చేయడం సరికాదన్నారు. ప్రభుత్వపరంగా ఎలాంటి తప్పు లేకపోయినా రాజకీయాలు చేయడం సరికాదని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా యూనివర్సిటీ వీసీలను నియమిస్తున్నట్లు- తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీని టాప్ -100 వర్సిటీల్లో ఒకటిగా తీర్చిదిద్దే బాధ్యతను ముఖ్యమంత్రి తనకు అప్పగించారని పేర్కొన్నారు. కొంతమంది వారి స్వార్థం కోసం కావాలని విశ్వవిద్యాలయాల్లో గొడవలు సృష్టించడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో భవనాలు లేని పాలిటెక్నిక్ కళాశాలలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు- మంత్రి నారా లోకేశ్ శాసనసభలో తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రెండు కళాశాలల భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. చోడవరం, పొన్నూరు, బేతంచర్ల, మైదుకూరు, గుంతకల్లు కాలేజీలకు భూములు కేటాయించామని.. మచిలీపట్నం, కేఆర్ పురం, అనపర్తిలో త్వరలో కేటాయిస్తామని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎంపీ లాడ్స్, సీఎస్ఆర్ నిధులను అనుసంధానించి సొంత భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్లు 70శాతంగా ఉన్నాయన్నారు. కన్వెన్షనల్ కోర్సులకు ఎవరూ రావడం లేదని..వాటిని రీడిజైన్ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## బీర్ల ఐలయ్యవి పార్టీ వ్యతిరేక చర్యలు

### మండిపడ్డ మరో ఎమ్మెల్యే సామేలు

**యాదాద్రి భువనగిరి,**

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీర్ల ఐలయ్య లఫంగి రాజకీయాలు మానుకుని, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రాజకీయ వ్యభిచారం చేసుకోవాలన్నారు. భువనగిరిలో మీడియాతో మందుల సామేల్ మాట్లాడారు. మదర్ డైరీ ఎన్నికల్లో తమ జిల్లా నాయకులు కొంతమంది బీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకుంటున్నట్లు- ఆరోపించారు. డీసీసీ అధ్యక్షుడు, మదర్ డైరీ చైర్మన్ మీకు బంధుత్వం కోసం కాంగ్రెస్ పార్టీని బొందపెట్టవద్దన్నారు. మదర్ డైరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే నైతికంగా బాధ్యత వహిస్తూ బీర్ల ఐలయ్య తన పదవులకు రాజీనామా చేయాలన్నారు. ప్రభుత్వ విప్‌గా ఉన్న బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీని బొందపెట్టె- ప్రయత్నం చేస్తున్నట్లు- మండిపడ్డారు. రేమదర్ డైరీ ముగ్గురు డైరెక్టర్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని చైర్మన్లను వేడుకుంటున్నట్లు- చెప్పారు. ఎవరి ప్రలోభాలకు గురి కాకుండా ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడు, మదర్ డైరీ చైర్మన్ జంగిలి పనులు, లఫంగ పనులు చేయకండని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ఓడితే నాయకులు, కార్యకర్తలు వారికి తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

## రేవంత్ వైఖరి వల్లనే ఎల్ అండ్ టి నిష్క్రమణ

**హైదరాబాద్,**

సిఎం రేవంత్ వైఖరి వల్నే ఎల్ అండ్ టి మెట్రోను వదులుకుందని కెటిఆర్ అన్నారు. అనేక కష్టాలు ఎదుర్కొని ఎల్ అండ్ టీ .. మెట్రోను నడిపింది. దాని నిష్క్రమణ రాష్ట్ర ప్రభుత్వానికి మాయని మచ్చ. పెట్టుబడిదారులను సాక్షాత్తూ ముఖ్యమంత్రే బెదిరిస్తున్నారు. నియంతలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ మెట్రోకు మంచి డిమాండ్ ఉండేదని, తాము దిగిపోయే నాటికి దేశంలోనే రెండో అతిపెద్ద వ్యవస్థగా ఉందని కేటీఆర్ అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడే ఎయిర్‌పోర్టు మెట్రోకు కూడా శంకుస్థాపన చేసినట్లు- చెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో వైఎస్ఆర్ ఓఆర్ఆర్ నిర్మించినప్పుడు ఒక మంచి పని చేశారని, రోడ్డు పక్కన కొంత భూమిని అదనంగా వదిలారని చెప్పారు. 400 కి.మీ మేర మెట్రో విస్తరణకు కేసీఆర్ ప్రణాళికలు రచించారు. దశలవారీగా మెట్రో విస్తరణకు గతంలో కేబినెట్ ఆమోదం తెలిపింది. అధికారంలోకి రాగానే రేవంత్‌రెడ్డి అనాలోచితంగా ఎయిర్‌పోర్టు మెట్రోను రద్దు చేశారు. ఆయన తలచుకుంటే ఇప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో పూర్తయ్యేది. భూసేకరణ ఇబ్బంది కూడా లేదు. ఎయిర్‌పోర్టు మెట్రో కొనసాగించాలని ఎల్ అండ్ టీ- కోరింది. అందుకు రేవంత్‌రెడ్డి ఒప్పుకోలేదు. అప్పటి నుంచే సీఎం, ఎల్ అండ్ టీ- మధ్య గొడవ మొదలైంది. రేవంత్‌రెడ్డి వల్ల ఆ సంస్థ చాలా ఇబ్బంది పడింది. ఆయన వైఖరి వల్లే ఆ సంస్థ వెళ్లిపోతోంది.

## బ్రహ్మోత్సవాల్లో గద్వాల పంచెలు

### ఏటా ఆనవాయితీగా సమర్పిస్తున్న నేతన్నలు

**తిరుమల**

: శ్రీవేంకటేశ్వర స్వామి వార్లకు మొదటి రోజు కట్టే పంచెలను చేనేత కార్మికులు సమర్పిస్తారు. నెల రోజులపాటు నియమనిష్టలతో నేసిన పంచెల్ని వేంకటేశ్వర స్వామి వార్లకు కట్టించే సాంప్రదాయాన్ని గద్వాల రాజులు 350 ఏళ్ల క్రితం కొనసాగిస్తే, వారి వారసులు నేటికి గద్వాల చేనేత కార్మికులతో పంచెలు నేయించి తిరుమల తిరుమల తిరుపతి దేవస్థానమునకు సమర్పిసున్నారు. ఈ పంచెల్ని కట్టిన తర్వాత అర్చకులు స్వామి చెవిలో మూడు సార్లు ' గద్వాల ఏరువాడ జోడు పంచెలు వచ్చాయి ' అని చెపుతారు , ఆ తరువాత స్వామికి గద్వాల సంస్థానము వారితో హారతి ఇప్పించడము ఒక సాంప్రదాయముగా వస్తున్నది. నడిగడ్డగా పిలిచే గద్వాల ప్రాంతము కృష్ణా , తుంగభద్ర నదుల మధ్యలో ఉండటము వలన ఏరువాడగా, రెండు పంచెలు కాబట్టి జోడు అనే పదము వచ్చినదని చేనేత కార్మికులు చెప్పుతారు. వీటిని నేయడానికి నాణ్యమైన పట్టును, మిగితా భాగము నూలును వాడతారు . దీనికి అనుగుణముగా పంచేల అంచులకు ఎక్కువ భాగం ఎరుపు, ఆ పైన ఆకుపచ్చ , బంగారు వర్ణముల పట్టు వాడతారు. ఈ పంచెలు ఒక్కొకటి పది మీటర్ల పొడవు, రెండున్నర మీటర్ల వెడల్పుతో నేస్తారు.

## శక్తిపూజకు మూలం శరన్నవరాత్రి

### ఒక్కో ప్రాంతంలో ఒక్కో ఆచారం

**విజయవాడ,**

ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవ రోజు విజయ దశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది.దసరా నవరాత్రి వేడుకలను దేశం నలుమూలలా ఒక్కో ప్రాంతంలో ఒక్కో రీతిలో జరుపుకొంటారు. దేశంలోని తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో దసరా వేడుకలు అత్యంత వైభవోపేతంగా జరుగుతాయి. పశ్చిమబెంగాల్, ఒడిశా, అసోం రాష్ట్రాల్లో ఊరూరా దేదీప్యమానమైన అలంకరణలతో దేవీ మండపాలు పెద్దసంఖ్యలో కనిపిస్తాయి. సప్తమి, అష్టమి, నవమి తిథులలో బెంగాలీలు దుర్గామాతకు విశేష పూజలు చేస్తారు.దశమినాడు కాళీమాతను పూజిస్తారు. కోల్‌కతాలో కొలువుతీర్చిన దేవీవిగ్రహాలను నవరాత్రుల చివరిరోజున హుగ్లీ నదిలో నిమజ్జనం చేస్తారు. అదేరోజున కుమారీపూజ చేస్తారు. ఒడిశాలో ఊరూరా వాడవాడలా దుర్గా మండపాలను ఏర్పాటు చేసి, తొమ్మిదిరోజులూ పూజలు నిర్వహిస్తారు. విజయదశమి రోజున విజయదుర్గను ఆరాధిస్తే అపజయాలు ఉండవని ఒడిశా ప్రజల విశ్వాసం.ఒడియా మహిళలు నవరాత్రుల సందర్భంగా మానికలో వడ్లు నింపి, ఆ మానికను లక్ష్మీదేవిలా భావించి పూజిస్తారు. విజయదశమి రోజునే శ్రీరాముడు రావణుడిని వధించాడని విశ్వసిస్తారు. రావణవధకు ప్రతీకగా విశాలమైన కూడళ్లలో, మైదానాల్లో భారీ పరిమాణంలోని రావణుడి దిష్టిబొమ్మలను ఏర్పాటు చేసి, బాణసంచాతో కాలుస్తారు. చాలాసేపు కాలుతూ ఉండే రావణకాష్టాన్ని తిలకించడానికి కూడళ్లలో, మైదానాల్లో జనాలు పెద్దసంఖ్యలో గుమిగూడతారు. విజయదశమి తర్వాత వచ్చే పున్నమి వరకు ఒడిశాలో మహిళలు 'జొహ్ని ఉసా' వేడుకలను జరుపుకొంటారు. గౌరీదేవిని ఆరాధిస్తూ జరిపే ఈ వేడుకలో తెలంగాణలోని 'బతుకమ్మ పండుగ' వేడుకలను పోలి ఉంటాయి. గుజరాత్‌లో దసరా వేడుకల సందర్భంగా ప్రధానంగా పార్వతీదేవిని ఆరాధిస్తారు. ఇంటింటా శక్తిపూజ చేయడం గుజరాతీల ఆచారం. ఇంటి గోడలపై శ్రీచక్రం, త్రిశూలం, శక్తి ఆయుధం చిత్రాలను పసుపుతో చిత్రించి, అలంకరిస్తారు.సమీపంలోని పొలం నుంచి తీసుకు వచ్చిన మట్టితో వేదిక ఏర్పాటు చేసి, దానిపై గోధుమలు, బార్లీ గింజలను చల్లి, దానిపై నీటితో నింపిన మట్టి కుండను పెట్టి, అందులో పోకచెక్క లేదా రాగి లేదా వెండి నాణేన్ని వేస్తారు. ఆ మట్టికుండనే దేవీ ప్రతిరూపంగా భావించి పూజిస్తారు. అష్టమి రోజున హోమం చేసి, దశమి రోజున నిమజ్జనం చేస్తారు.దశమి తర్వాత వచ్చే పున్నమి వరకు జరిగే 'గర్బా' వేడుకల్లో మహిళలు నృత్యగానాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొంటారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్

## టీమిండియా టెస్ట్ టీమ్ నుంచి కరుణ్ నాయర్ ఔట్..

వెస్టిండీస్‌తో సొంతగడ్డపై జరిగే టెస్ట్ సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్‌కు చోటు దక్కలేదు. 8 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులోకి వచ్చిన కరుణ్ నాయర్.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఇంగ్లండ్ పర్యటనలో నాలుగు టెస్ట్‌ల్లో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. దాంతో అతనిపై వేటు పడింది. తాజాగా తన వేటుపై స్పందించిన కరుణ్ నాయర్ నిరాశ వ్యక్తం చేశాడు. తనను ఎందుకు తప్పించారో తెలియదని, సెలెక్టర్లనే అడగాలని తెలిపాడు.'నాకు ఏం చెప్పాలో తెలియడం లేదు. మాటలు రావడం లేదు. దీని గురించి మీరు సెలెక్టర్లనే అడగాలి. ఇంగ్లండ్‌తో ఆఖరి టెస్ట్‌లో నేను 50 పరుగులు చేశాను. తొలి ఇన్నింగ్స్‌లో నేనే టాప్ స్కోరర్‌గా నిలిచాను. జట్టుకు నా వంతు సహాయ సహకారాన్ని అందించాను. ముఖ్యంగా ఆ మ్యాచ్‌లో మేం విజయం సాధించాం. కానీ




సెలెక్టర్లు ఈ విషయాన్ని పట్టించుకోలేదు. నాకు జట్టులో స్థానం ఉంటుందని భావించాను.ప్రస్తుతానికి నేను చేయగలిగేది కూడా ఏమీ లేదు. నేను మరింత కష్టపడాలి. నా కెరీర్ గురించి నేను చాలా క్లారిటీతో ఉన్నాను. నా సాయశక్తులా ప్రయత్నించాను. కానీ సెలెక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. వారి నిర్ణయాన్ని గౌరవించాలి. ఇప్పుడు నేను రంజీ ట్రోఫీ కోసం సిద్ధమవుతున్నాను.'అని కరుణ్ నాయర్ చెప్పుకొచ్చాడు.ఇంగ్లండ్ పర్యటనలో తాము ఆశించిన రీతిలో రాణించకపోవడంతోనే కరుణ్ నాయర్‌పై వేటు వేసామని భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చాడు. జట్టు ప్రకటన అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు




ఓపికగా సమాధానాలు ఇచ్చాడు. 'ఇంగ్లండ్ పర్యటనలో కరుణ్ నాయర్ నుంచి మేం మరింత నిలకడైన ప్రదర్శనను ఆశించాం. ఒక్క ఇన్నింగ్స్ గురించి మాట్లాడటం సరికాదు. ప్రస్తుతం సమయంలో పడిక్కల్ కాస్త మెరుగైన ప్రదర్శన ఇవ్వగలడని మేం భావిస్తున్నాం. మేం అందరికీ 15-20 టెస్ట్ మ్యాచ్‌లు ఆడే అవకాశం ఇవ్వలేం.'అని గవాస్కర్ సమాధానమిచ్చాడు. అక్టోబర్ 2 నుంచి అహ్మదాబాద్ వేదికగా భారత్, వెస్టిండీస్ మధ్య తొలి టెస్ట్ ప్రారంభం కానుంది.

వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపికైన భారత జట్టు..


శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రవీంద్ర జడేజా(వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్,కేఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, ఎన్. జగదీశన్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్.




## భారత్‌ను రెచ్చగొట్టేందుకు ఆ సైగలు చేయలేదు

### పాకిస్థాన్ పేసర్ హరీస్ రౌఫ్

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) ముందు పాకిస్థాన్ పేసర్ హరీస్ రౌఫ్ ఎలాంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు. తాను ఎలాంటి తప్పిదం చేయలేదని గట్టిగా వాదించినట్లు తెలుస్తోంది. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో హరీస్ రౌఫ్ వివాదాస్పద సంజ్ఞలు చేసిన సంగతి తెలిసిందే. భారత్‌కు చెందిన జెట్ ఫ్లైట్స్‌ను కూల్చేశామని ప్రేక్షకులకు తెలియజేస్తూ .. 6-0 అనే సంజ్ఞలు చేశాడు.పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత సాయుధ బలగాలు ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిభిరాలపై దాడులు జరిపిన సంగతి తెలిసిందే. అయితే ఈ దాడుల సమయంలో భారత్‌కు చెందిన 6 రాఫెల్ యుద్ధ విమానాలను కూల్చినట్లు పాకిస్థాన్ అబద్ధపు ప్రకటన చేసింది. ఇందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటి వరకు ప్రపంచానికి చూపించలేదు. కానీ భారత్‌పై తామే యుద్ధం గెలిచామని సంబరాలు చేసుకుంది. భారత్‌తో మ్యాచ్‌లోనూ ఇదే విషయాన్ని తెలియజేస్తూ హరీస్




రౌఫ్ 6-0 సంజ్ఞలు చేశాడు. అంతేకాకుండా కవ్వింపులకు పాల్పడుతూ భారత్ ఆటగాళ్లతో వాగ్వాదానికి దిగాడు.అయితే హరీస్ రౌఫ్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా భారత అభిమానులు అతన్ని సోషల్ మీడియా వేదికగా ఏకీపారేసారు. అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే అతన్ని ఐసీసీ వివరణ కోరగా.. తాను భారత్‌ను ఉద్దేశించి ఆ సంజ్ఞలు చేయలేదని వాదించినట్లు సమాచారం. హాఫ్ సెంచరీ అనంతరం గన్ ఎక్కుపెట్టి సంబరాలు చేసుకున్న పాకిస్థాన్ ఓపెనర్ సహిబ్‌జాద్ ఫర్హాన్ సైతం.. ఇదే అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. తన సంబరాల వెనుక ఎలాంటి




రాజకీయపరమైన చర్య లేదని, గతంలో ధోనీ, కోహ్లీ కూడా ఇలా సంబరాలు చేసుకున్నారని ఫర్హాన్ ఐసీసీకి వివరణ ఇచ్చినట్లు సమాచారం. అయితే ఈ ఇద్దరి మ్యాచ్ ఫీజులో ఐసీసీ కోత విధించే అవకాశం ఉంది. త్వరలోనే ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన చేయనుంది. క్రికెట్ మ్యాచ్‌లో రాజకీయపరమైన విషయాలను ప్రస్తావించడం, సంజ్ఞలు చేయడం రూల్స్‌కు విరుద్ధం. ఇక పాక్‌పై విజయాన్ని భారత సాయుధ బలగాలకు అంకితం చేసిన సూర్యకుమార్ యాదవ్‌ను కూడా ఐసీసీ మందలించింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రకటనలు చేయవద్దని, కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది.

## ముంబై ఇండియన్స్‌లోకి సునీల్ గవాస్కర్..?

సునీల్ గవాస్కర్.. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు ఆడాలనుకుంటున్నాడు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించాడు. తనను ముంబై ఇండియన్స్ జట్టులోకి తీసుకోవాలని ఆ జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యాను కోరినట్లు తెలిపాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా దుమ్మురేపుతోంది. వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో గెలిచి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. గత బుధవారం బంగ్లాదేశ్‌తో జరిగిన సూపర్-4 మ్యాచ్‌లోనూ టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతోనే ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆసియా కప్ టోర్నీకి సునీల్ గవాస్కర్ కామెంటేటర్‌గా వ్యవహరిస్తున్నాడు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్ అనంతరం సునీల్ గవాస్కర్.. హార్దిక్



పాండ్యా సుదీర్ఘంగా మాట్లాడాడు. ఈ సంభాషణ గురించి అధికారిక బ్రాడ్‌కాస్టర్ సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ హెూస్ట్ ప్రశ్నించాడు.హార్దిక్ పాండ్యాతో ఏం మాట్లాడారని వివరణ కోరాడు. ఇందుకు సునీల్ గవాస్కర్ తనదైన శైలిలో సమాధానమిచ్చి నవ్వులు పూయించాడు. ముంబై ఇండియన్స్ కెప్టెప్ అయిన హార్దిక్ పాండ్యాను ఐపీఎల్‌లో తనను పరిగణలోకి తీసుకోవాలని కోరానని చెప్పాడు. దాంతో హెూస్ట్ పగలబడి నవ్వాడు. ఈ వీడియోపై నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్




చేస్తున్నారు. ఎటకారంలో గవాస్కర్‌ను మించినోడు లేడని కామెంట్ చేస్తున్నారు. తన కెరీర్‌లో 125 టెస్ట్‌లు ఆడిన గవాస్కర్ 10122 పరుగులు చేశాడు. ఇందులో 34 శతకాలు ఉన్నాయి. 108 వన్డేల్లో 3092 పరుగులతో రాణించాడు. 1983 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో సునీల్ గవాస్కర్ ఒక సభ్యుడు. అతని సారథ్యంలో టీమిండియా వరల్డ్ ఛాంపియన్‌షిప్ టైటిల్ గెలిచింది.మరోవైపు ముంబై ఇండియన్స్‌తోనే తన ఐపీఎల్ కెరీర్ ప్రారంభించిన హార్దిక్ పాండ్యా 2021 వరకు ఆ జట్టుకే ఆడాడు. ఐపీఎల్ 2022 మెగా వేలానికి ముందు అతను గుజరాత్ టైటాన్స్‌కు వెళ్లి ఆ జట్టు సారథ్యం బాధ్యతలు చేపట్టాడు. అరంగేట్ర సీజన్‌లోనే టైటిల్ అందించిన హార్దిక్ పాండ్యా.. ఆ మరుసటి ఏడాది రన్నరప్ టైటిల్ అందుకున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్‌కు ముందు క్యాష్ డీల్ ట్రేడింగ్ ద్వారా ముంబై ఇండియన్స్ జట్టులోకి వచ్చి సారథ్య బాధ్యతలు చేపట్టాడు. అయితే ఐపీఎల్ 2020 నుంచి ముంబై ఇండియన్స్ ఒక్క టైటిల్ కూడా గెలవలేదు.



# మాతృత్వంపై అవగాహన

## మహిళా కమిషన్ఆధ్వర్యంలో కార్యక్రమం

హైదరాబాద్,

నవరాత్రి,బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా మహిళా కమిషన్ ఛైర్పర్సన్ నేరెళ్ళ శారద అధ్యక్షతన బుద్ధభవన్‌లో 'మాతృత్వం మరియు ఆరోగ్యం' పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ కార్యదర్శి మాట్లాడుతూ మాతృత్వం, మహిళల ఆరోగ్యం, అలాగే మహిళా కమిషన్ అందిస్తున్న సేవల గురించి వివరించారు. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ ,నేరెళ్ళ శారద మేడమ్ గారు బతుకమ్మ, నవరాత్రి ఉత్సవాల ప్రాముఖ్యతను, మహిళల ఆరోగ్యం పట్ల తీసోకోవాల్సిన జాగ్రత్తలు మహిళలకు తెలియజేశారు. హైడ్రా కమిషనర్, రంగనాథ్ మాతృత్వంలో ఆహారపు అలవాట్లు-, సమతుల ఆహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు బతుకమ్మ పండగ ప్రకృతికి దగర చేస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు , అంగన్వాడీ టీ-చర్స్, బుద్ధ భవన్ లోని వివిధ శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమం అనంతరం బతుకమ్మ ఉత్సవాల్లో మహిళలు అందరూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నరూ. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ ఛైర్పర్సన్ నేరెళ్ళ శారద, హైడ్రా కమిషనర్ రంగనాథ్ , హైడ్రా ఎస్పీ అడ్మిన్ , కమిషన్ సెక్రటరీ గారు పద్మజ రమణ మరియు అంగన్వాడీ టీ-చర్స్,వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎంజిబిఎస్ నుంచి బస్సుల నిలిపివేత

## ఉప్పల్, జెబిఎస్, ఆరాంఘర నుంచి సర్వీసులు

## ఎక్స్ వేదికగా ఎండి సజ్జన్నార్ వెల్లడి

హైదరాబాద్,

మూసీ నదికి భారీ వరద కారణంగా ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి వరద నీరు చేరింది. దీంతో ఇక్కడి నుంచి బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ 'ఎక్స్' వేదికగా ప్రయాణికులకు సూచనలిచ్చారు. ప్రయాణికులు ఎంజీబీస్‌కు రావొద్దని పేర్కొన్నారు. ఎంబీజీఎస్ నుంచి బయలుదేరే బస్సులను హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి సంస్థ నడుపుతోంది. ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ వైపునకు వెళ్లే సర్వీసులు జేబీఎస్ నుంచి నడుస్తున్నాయి. వరంగల్, హనుమకొండ వైపునకు వెళ్లేవి ఉప్పల్ క్రాస్ రోడ్స్ నుంచి వెళ్తున్నాయి. సూర్యాపేట, నల్గొండ, విజయవాడ వైపునకు బస్సులు ఎల్బీనగర్ నుంచి నడుస్తున్నాయి. మహబూబ్‌నగర్, కర్నూలు, బెంగళూరు వైపునకు వెళ్లే సర్వీసులు ఆరాంఘర్ నుంచి వెళ్తున్నాయని అన్నారు. పొరపాటు-న ఎంజీబీఎస్‌కు ఎవరైనా ప్రయాణికులు వచ్చినా వారిని తరలించేందుకు అవసరమైనన్నీ లోకల్ బస్సులు అందుబాటులో ఉంచాం. వారిని ఆయా బోర్డింగ్ ప్రాంతాలకు లోకల్ బస్సుల్లో తరలించేందుకు సిద్ధంగా ఉన్నాం. వర్షాలు, వరద తగ్గుముఖం పట్టేవరకు ఎంజీబీఎస్‌కు ఎవరూ రావొద్దని విజ్ఞప్తి అని తెలిపారు. చాదర్‌ఘాట్, చంచల్‌గూడ, జియాగూడ, నార్సింగి, బండ్లగూడ జాగీరు వద్ద మూసీ ఉధృతి కొనసాగుతోంది. భారీ వర్షాలతో నగరంలో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. జంట జలాశయాల నుంచి మూసీకి నీటిని వదలడంతో నది పొడవునా భయాందోళనలు నెలకొన్నాయి. వరద నీటితో ముసారాంబాగ్, చాదర్‌ఘాట్ బ్రిడ్జీలపై వరద ఉధృతంగా ప్రవహించింది. ముసారాంబాగ్ నూతన పైవంతెన నిర్మాణ సామగ్రి కొట్టుకుపోయింది. స్లాబు వేయడం కోసం ఏర్పాటు- చేసిన ఇనుమ దిమ్మెలు, వాటి కింద వేసిన పునాదులను వరద ప్రవాహం ఊడ్చేసింది. నదికి ఇరువైపులా పలు కాలనీలు నీట మునిగాయి. అధికారులు వందలాది మందిని సమీపంలోని పునరావాస కేంద్రాలకు తరలించి ఆహారం అందించారు. మూసానగర్, శంకర్‌నగర్ బస్తీల్లోని పలు కుటుంబాలు ఇళ్లను ఖాళీ చేయకపోవడంతో పోలీసులు బలవంతంగా వారిని బయటకు తీసుకెళ్లారు. ఈ రెండు వంతెనలపై వాహనాల రాకపోకలు పోలీసులు నిలిపేశారు. మూసారాంబాగ్ నుంచి అంబర్‌పేట వైపు వచ్చే అన్ని వాహనాలను భారత్ పెట్రోల్ పంప్ వద్ద నుంచి గోల్నాక కొత్త వంతెన వైపు మళ్లించారు. ట్రాఫిక్ హెల్ప్ లైన్ 90102 03626కి కాల్ చేయాలని హైదరాబాద్ సిటీ- సంయుక్త పోలీసు కమిషనర్(ట్రాఫిక్) జోయల్ డెవిస్ శుక్రవారం రాత్రి తెలిపారు. రాజధానిలో గురువారం అర్ధరాత్రి నుంచి శు క్రవారం రాత్రి వరకు వరుణుడు తెరపినివ్వలేదు. ఎడతెగని వానతో నగరమంతా బురదమయమైంది. రహదారులపై వరద ప్రవాహం అలాగే కొనసాగింది. కూడళ్లు, లోతట్టు-ప్రాంతాల్లో నీరు నిలిచింది. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి 9గంటల వరకు చాంద్రాయణగుట్టలో 6.1సెం.మీ గరిష్ఠ వర్షపాతం నమోదైంది.

# తప్పు చేయను..తప్పులు చేసేవారిని వదలను

**రాజకీయ ముసుగులో నేరాలు సహించేది లేదు**

**గత ప్రభుత్వ హయాంలో అందరూ బాధితులే**

**తనతో సహా అందరిపైనా రకరకాల కేసులతో వేధింపులు**

**వైకాపా అరాచకానికి పరాకాష్టగా నాటి పాలన**

**సింగపూర్ వారిని కూడా బెదిరించిన ఘనులు**

**రాష్ట్రం నుంచి పరిశ్రమను తరలించిన గల్లా జయదేవ్**

**రాష్ట్రంలో శాంతిభద్రతల రక్షణకు పెద్దపీట**


**డ్రోన్లు, సిసి కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ**

**ఆడపిల్లల జోలికి వస్తే అదే చివరి రోజు కావాలి**

**అసెంబ్లీలో శాంతిభద్రతలపై చర్చలో సిఎం చంద్రబాబు**

అమరావతి,

తను ఎలాంటి తప్పు చేయనని, తప్పు చేసే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. రాజకీయ ముసుగులో తప్పులు చేస్తూ నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. ఆడపిల్లల జోలికి వస్తే అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. డ్రోన్లు, సిసి కెమెరాలతో రాష్ట్రం మొత్తం డేగకన్నుతో పరిశీలిస్తున్నామని, ఎవరు కూడా తప్పులు చేసి ఇక తప్పించుకోలేరని అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాంతి భద్రతల అంశంపై స్వల్ప కాలిక చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. శాంతిభద్రతలు- సామాజిక మాధ్యమాల అంశంపై సీఎం ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం గురించి పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారని తెలిపారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడుపైనా అత్యాచారయత్నం కేసులు పెట్టారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి, స్పీకర్, డిప్యూటీ- స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ గత పాలకులు పెట్టిన అక్రమకేసుల బాధితులే అని చంద్రబాబు చెప్పుకొచ్చారు. తనపై 17 కేసులు పెట్టి వేధించారని.. ఇది అరాచకానికి పరాకాష్ట అంటూ మండపడ్డారు. యువగళం పాదయాత్ర ద్వారా మంత్రి లోకేష్ ప్రజలను కలిస్తే కేసులు పెట్టారని.. 'అంగళు లో గత పాలకులు నాపై దాడి చేసి తిరిగి నాపైనే కేసులు పెట్టారని గుర్తుచేశారు. ప్రజలతో మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు- తొలగించి వేధించారని మండిపడ్డారు. ఇప్పుడు మంత్రులుగా ఉన్న అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్ధన్ రెడ్డి, సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర, జేసీ ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి ఇలా నేతలందరిపై కేసులు పెట్టారని తెలిపారు . గత ప్రభుత్వ హయాంలో అందరిపైనా కేసులు, వేధింపులే అని అన్నారు. రఘురామకృష్ణంరాజును అరెస్టు చేసినప్పుడు తమకు నిద్ర లేకుండా పోయిందని అప్పటి దారుణాలను సీఎం వివరించారు. అమరావతి రైతులు రాజధాని కోసం పోరాడుతుంటే.. స్నానాలు చేసే బాత్ రూమ్‌లపై డ్రోన్లు ఎగరేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పాదయాత్రలోనూ అడుగడుగునా అడ్డంకులు కల్పించారన్నారు. వీళ్ల అరాచకాలు భరించలేక పారిశ్రామిక వేత్తలు కూడా రాష్ట్రం నుంచి పారిపోయారని తెలిపారు. అప్పటి గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తీసుకెళ్లిపోయారని.. రాజకీయాల నుంచి కూడా తప్పుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సింగపూర్ ప్రభుత్వం ప్రపంచంలోనే అంత్యంత గౌరవప్రదమైనదన్నారు. చివరకు ట్రంప్, కిమ్‌కు చర్చలు సింగపూర్‌లో పెట్టారని తెలిపారు. సింగపూర్‌లో నైట్ క్లీనింగ్ చూసి హైదరాబాద్‌లో ప్రవేశపెట్టినట్లు- గుర్తుచేశారు. 2014 ఎన్నికల్లో రాజధానిని కడతామని చెప్పామని.. సింగపూర్‌కు సమానంగా కడతామని తెలిపారు. అక్కడి ప్రభుత్వం మాస్టర్ ఎ÷-లాన్‌ను ఫ్రీగా చేసి ఇచ్చిందని.. అలాంటి వాళ్లను వీళ్లు భయపెట్టారంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నాయుడు విరుచుకుపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచారాలు, ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత పాలకుల హయాంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని..కూటమి అధికారంలోకి వచ్చిన సమయం నుంచి ఒక్కో వ్యవస్థనూ సరిదిద్దుకుంటూ వస్తున్నామన్నారు. నేరస్థులకు అండగా ఉండే రాజకీయ నేతలను తాను ఇంతవరకూ చూడలేదని.. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తులను బయటపెట్టాలని... వారి ముసుగు తీస్తే ప్రజలే అర్థం చేసుకుంటారని తెలిపారు. వాహనాలకు సంబంధించి నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగానే ఉంటామని తేల్చిచెప్పారు. ప్రస్తుతం టెక్నాలజీ ఫ్రాడ్స్, సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయని.. నిద్ర లేచినప్పటి నుంచి నిద్ర పోయే వరకూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పేటియం బ్యాచ్‌లు పెద్ద ఎత్తున ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని... అది ఫేక్ అని మనమే చెప్పుకునే పరిస్థితులు ఉన్నాయన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా.. ఇప్పుడు మరోలా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. వివేకా హత్య కేసు ఘటన జరిగినప్పుడు క్రైమ్ సీన్‌లో శంకరయ్య ఉన్నారని.. వివేకా హత్య కేసులో ముఖ్యమంత్రిగా తననూ ఏమార్చారన్నారు. గుండెపోటు కాదు గొడ్డలి పోటు అని తేలిందని... అక్కడున్న రక్తాన్ని శుభ్రం చేశారని తెలిపారు. ఏమీ తెలియని వారిలా అమాయకంగా వచ్చి స్టేట్ మెంట్ ఇచ్చారని.. ఫేక్ రాజకీయాలకు ఇది ప్రత్యక్ష ఉదాహరణ అని సీఎం చెప్పుకొచ్చారు. రాజకీయ పరంగా చాలా మందిని ఎదుర్కొన్న తాను ఇప్పుడు నేరస్తుల్ని ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. శంకరయ్య ఒక సీఎంకు నోటీసులు పంపించటం అంటే ఎంత ధైర్యం చేసి ఉండాలి. నేరం జరిగినప్పుడు సీన్ ఆఫ్ అఫెన్సులో సీఐగా విధులు నిర్వహించి నేరం జరిగిన ప్రాంతాన్ని రక్షించాలి. క్రిమినల్స్‌తో కలిసి పోయి ముఖ్యమంత్రికే నోటీసు పంపించే స్థాయికి శంకరయ్య చేరుకున్నారు. పొగాకు రైతుల్ని పరామర్శించడానికి వెళ్లి సినిమా డైలాగులు చెప్తారా?' అంటూ ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇకపోతే మహిళలపై రాష్ట్రంలో నేరాలు తగ్గాయి. గతంతో పోల్చుకుంటే 4.84 శాతం మేర మహిళలపై నేరాలు తగ్గాయి. వరకట్న మరణాలు 43 శాతం తగ్గాయి. మహిళా హత్యలు 15 తగ్గాయి. మహిళా ఆత్మహత్యలు 59 శాతం తగ్గాయి. మహిళలపై సైబర్ వేధింపులు 17 శాతం తగ్గాయి. వరకట్న వేధింపులు 25 శాతం తగ్గాయి. మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారిలో 343 మందికి శిక్షలు పడ్డాయి. మహిళలను కించపరిచేలా పోస్టింగ్‌లు పెట్టి అవమానిస్తారా? ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరిస్తున్నాం. మహిళలపై నేరం జరిగితే కేవలం 8-10 నిముషాల్లోపే ఘటనా స్థలికి చేరుకునేలా చర్యలు చేపట్టాం. శక్తి టీమ్‌లను ఏర్పాటు- చేసి మహిళల రక్షణ పట్ల చర్యలు చేపడుతున్నాం. సెక్సువల్ అఫెండర్లపైనా రౌడీషీట్లను ఓపెన్ చేస్తాం, ఆన్ లైన్‌లోనూ ఫోటోలు పెట్టి ఎక్స్ పోజ్ చేస్తాం' అని వార్నింగ్ ఇచ్చారు.సింగయ్యను కారు కింద తొక్కించేసి తిరిగి బురదజల్లే ప్రయత్నం చేశారని ఫైర్ అయ్యారు సీఎం. కనీసం మానవత్వం లేకుండా పొదల్లోకి విసిరేసి వెళ్లిపోయారన్నారు. తిరిగి మృతుడి భార్యతో అసత్యాలు చెప్పించారని.. తన భర్త జగన్ కారు కింద చనిపోలేదని, పోలీసులు అంబులెన్సులో తీసుకెళ్లి చంపేశారని చెప్పించారన్నారు. మామిడి రైతులను పరామర్శించడానికి వెళ్లి రోడ్డుపై మామిడికాయలు ట్రాక్టర్లతో తొక్కించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.




శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టంగా చెబుతున్నామన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు అనుగుణంగా ఏపీ ముందుకు వెళ్లాలని.. అగ్రస్థాయి రాష్ట్రంగా ఏపీ ఉండాలని ఆకాంక్షించారు. గత పాలకులు టీడీపీ కార్యాలయంపై కూడా దాడి చేశారని.. దీనిపై అప్పటి గవర్నర్‌కు, కేంద్ర హోంమంత్రికి ఫిర్యాదు చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# మరణించిన వారి ఖాతాల క్లెయిమ్

## 15 రోజుల్లోగా పరిష్కారం

## బ్యాంకులకు ఆర్‌బిఐ మార్గదర్శకాలు

ముంబయి,

చనిపోయిన వారి బ్యాంకు ఖాతాలు, లాకర్లకు సంబంధించిన క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిబంధనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సవరించింది. 15 రోజుల గడువులోగా సెటిల్‌మెంట్ పక్రియ పూర్తవ్వాలని, ఒక వేళ ఆలస్యమైతే నిర్దిష్ట పరిహారాన్ని నామినీలకు ఇవ్వాల్సి ఉంటుందని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఆ మేరకు 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెటిల్‌మెంట్ ఆఫ్ క్లెయిమ్స్ ఇన్ రెస్పెక్ట్ ఆఫ్ డిసీజ్డ్ కస్టమర్స్ ఆఫ్ బ్యాంక్స్ డైరెక్షన్స్ 2025' కింద సవరించిన నిబంధనలను జారీ చేసింది. వీటిని సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని.. 2026 మార్చి 31 కంటే ఆలస్యం కారాదని తెలిపింది. నామినేషన్ లేదా సర్వైవర్‌షిప్ క్లాజ్‌తో ప్రారంభించిన డిపాజిట్ ఖాతాలకు సంబంధించి, డిపాజిటర్లు మరణించినపుడు నామినీ/సర్వైవర్‌కు వాటిని బదిలీ చేయడం బ్యాంకుల బాధ్యత అని ఆర్‌బీఐ తెలిపింది. నామినీ/సర్వైవర్‌షిప్ క్లాజ్ లేని ఖాతాల విషయంలో క్లెయిముల సెటిల్‌మెంట్‌కు సరళీకృత పక్రియ అవలంబించాలని స్పష్టం చేసింది. నిర్దిష్ట పరిమితికే ఇది వర్తిస్తుందని వివరించింది. ఖాతాలో సహకార బ్యాంకులకు రూ.5 లక్షలు, ఇతర బ్యాంకులకు రూ.15 లక్షలుగా ఈ పరిమితి ఉంది. ఈ పరిమితికి మించి మొత్తం ఉంటే వారసత్వ ధ్రువీకరణ పత్రం లేదా చట్టబద్ధ వారసత్వ ధ్రువపత్రం వంటి అదనపు పత్రాలను కోరవచ్చని తెలిపింది. ఆలస్యమైతే ఇదీ పరిహారం: 15 క్యాలెండర్ దినాల్లో క్లెయిమ్ సెటిల్‌మెంట్ చేయకపోతే.. బ్యాంకు ఖాతా విషయంలో 4శాతం వడ్డీ రేటుకు తక్కువ కాకుండా పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. సేఫ్ డిపాజిట్ లాకర్/కస్టడీలోని వస్తువుల విషయంలో.. ఆలస్యమైన ప్రతి రోజుకూ రూ.5000 చొప్పున చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది.

# ఉమమడి మెదక్‌లో భారీ వర్షాలు

## నీట మునగిని ఏడుపాయల ఆలయం

## మంజీరా నది ఉధృతితో వరదలు

మెదక్,

: ఉమ్మడి మెదక్ జిల్లాలో భారీ వర్షాలు కురిసాయి. సంగారెడ్డి నియోజకవర్గంలో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. ఈ వానలకు రోడ్లన్నీ జలయమయ్యాయి. కొండాపూర్ మండలం సైదాపూర్ నుంచి అనంతసాగర్ వెళ్లే రహదారి వరద కారణంగా కొట్టుకుపోయింది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలియిపోయాయి. ఏడుపాయల వనదుర్గ అమ్మవారి దగ్గర మంజీరా నది ఉగ్రరూపం దాల్చింది. గర్భగుడిని ముంచెత్తి అమ్మవారి పాదాలను తాకుతూ ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆనకట్ట నుంచి 85,396 క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. ఏడుపాయల రెండో, మూడో బ్రిడ్జి వద్ద ప్రమాదకర స్థాయిలో నీటి ప్రవాహం ఉంది. కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి నుంచి ఏడుపాయలకు వెళ్లే మొదటి బ్రిడ్జి వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు- చేశారు. ఏడుపాయల అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు పాపన్నపేట మండలం నాగ్సాన్ పల్లి నుంచి వెళ్లాలని సూచిస్తున్నారు. ఇకపోతే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా పలు వాగులు ఉప్పొంగడంతో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. లోలెవల్ వంతెనల పైనుంచి వాగుల నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. మహాదేవపూర్ మండలం చంద్రపల్లి వాగు ఉధృతి పెరగడంతో అన్నారం, నాగపల్లి, మద్దులపల్లి, పలుగుల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కాటారం మండలం దామెరకుంట గుండ్రత్ పల్లి మధ్యలో అలుగు వాగు ఉప్పొంగి రాకపోకలు నిలిచాయి. మహాదేవపూర్, కాటారం, పలిమేల, మలహార్, మహా ముత్తరం మండలలో భారీ వర్షం కురుస్తుంది.

# ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళతా

హైదరాబాద్,

ప్రజల పక్షానే తాము ఉంటామని.. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన శివధర్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ నియంత్రణ కోసం అన్ని శాఖల అధికారులతో కోఆర్డినేషన్ చేసుకుంటూ ముందుకు వెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తామని అన్నారు. సైబర్ నేరాలపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కృషి చేస్తోందని వెల్లడించారు. ప్రజలకు, పోలీసులకు మధ్య సంబంధాలను పెంపొందించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తామని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా డీజీపీగా అవకాశం ఇచ్చినందుకు తెలంగాణ ప్రభుత్వానికి శివధర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తానని ఉద్ఘాటించారు. ఇంటెలిజెన్స్‌లో ఎస్పీ స్థాయి నుంచి డీజీ స్థాయి దాకా పనిచేశానని.. తెలంగాణ రాష్ట్రంపై తనకు పూర్తి అవగాహన ఉందని వ్యాఖ్యానించారు. పోలీస్ విభాగంలో అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. డ్రగ్స్‌పై తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే చాలా చర్యలు తీసుకుందని.. ఈగల్ టీమ్ కూడా చాలా స్ట్రాంగ్‌గా పనిచేస్తోందని నొక్కిచెప్పారు. డ్రగ్స్ ఒక మహమ్మారి లాగా మారిందని.. ఒక పోలీసుతోనే దీన్ని నిర్మూలన కాదని.. ప్రజల నుంచి కూడా పెద్దఎత్తున సహకారం కావాలని తెలిపారు. సైబర్ క్రైమ్ సెక్యూరిటీలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ మోసాలు, సైబర్ సెక్యూరిటీ- సమస్య దేశం మొత్తం పెద్ద సమస్యగా మారిందని చెప్పుకొచ్చారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక





# అవన్నీ ఫేక్ ఫొటోలు

కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో సాయిపల్లవి బికినీ ఫొటోలు దర్శనమిస్తున్నాయి. అవి రియల్ అని కొందరు. కాదు ఫేక్ అని మరికొందరు.. సోషల్ మీడియా అంతా ఇవే వాదనలు. ఇంత వివాదం జరుగుతున్నా.. సాయిపల్లవి మాత్రం సైలెంట్‌గా ఉంది. దాంతో అవి నిజం కాబట్టే సాయిపల్లవి సైలెంట్‌గా ఉందంటూ పోస్టులు పెట్టారు. అయితే.. ఎట్టకేలకు తన బికినీ ఫొటోలపై సాయిపల్లవి క్లారిటీ ఇచ్చింది. షూటింగ్‌కి కాస్త గ్యాప్ రాగానే చెల్లి పూజా కన్నన్ ఫ్యామిలీతో కలిసి ఫారిన్ ట్రిప్‌కి వెళ్లింది సాయిపల్లవి. ఈ క్రమంలోనే తను బీచ్ ఒడ్డున ఎంజాయ్ చేసింది. దీనికి సంబంధించిన ఫుల్ వీడియోను సాయిపల్లవి తన ఇన్‌స్టాలో పోస్టు చేసింది. 'ఇవే అసలైన వీడియోలు, ఫొటోలు. ఏఐ కాదు' అంటూ క్యాప్షన్ పెట్టింది సాయిపల్లవి. దాంతో ఇన్నాళ్లు దర్శనమిచ్చిన బికినీ ఫొటోలన్నీ ఫేక్ అని తేలిపోయింది. అసలు వివరాల్లోకెళ్తే.. బీచ్‌లో అక్కతో దిగిన కొన్ని ఫొటోలను చెల్లి పూజా తన ట్విటర్‌లో పోస్టు చేసింది. వాటిని మార్ఫింగ్ చేసి బికినీ వేసుకున్నట్టు పోస్ట్ చేశారు. దీంతో అవి నిజమేనని నమ్మారు. ఈ విషయంలో సాయిపల్లవి క్లారిటీ ఇవ్వడంతో ఆమె అభిమానులు హ్యాపీగా ఫీలవుతున్నారు.




# 'దేవర' సీక్వెల్‌కు సన్నద్ధం



ఎన్టీఆర్ 'దేవర' చిత్రం గత ఏడాది సెప్టెంబర్ 27న విడుదలై బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో దేవర, వర పాత్రల్లో ఎన్టీఆర్ శక్తివంతమైన నటన అందరిని మెప్పించింది. సినిమా విడుదలై ఏడాది పూర్తయిన సందర్భంగా..దీనికి సీక్వెల్‌గా 'దేవర-2'ను తెరకెక్కించబోతున్నట్లు శనివారం నిర్మాణ సంస్థ సోషల్‌మీడియాలో ఓ ప్రకటన విడుదల చేసింది. 'దేవర' తుఫాను సముద్రతీరాల్ని తాకి విధ్వంసాన్ని సృష్టించి నేటితో ఏడాది పూర్తయింది.



# దీపావళికి నవ్వుల టపాసులు

'ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందిస్తూ ఓ వైబ్ క్రియేట్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ సినిమా చేశాం. ఈ సినిమాలో నేను జాలీగా లైఫ్‌ను గడిపే బాగా డబ్బున్న యువకుడు కుమార్ పాత్రలో కనిపిస్తా. ఈ సినిమా ప్రతీ ఒక్కరికి కాలేజీ రోజుల్ని గుర్తుకుతెస్తుంది' అన్నారు యువ హీరో కిరణ్ అబ్బవరం. ఆయన నటించిన తాజా చిత్రం 'కె-ర్యాంప్' దీపావళి పర్వదినం సందర్భంగా అక్టోబర్ 18న ప్రేక్షకుల ముందుకురానుంది. జైన్స్ నాని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రాజేష్ దండ, శివ బొమ్మకు నిర్మించారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ..దీపావళికి కుటుంబమంతా కలిసి చూసే చిత్రమిదని, నువ్వు నాకు నచ్చావు, మల్లీశ్వరి, వెంకీ, రెడీ తరహాలో మళ్లీ మళ్లీ చూసేలా ఉంటుందని చెప్పారు. ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో సాగే చిత్రమిదని, కె-ర్యాంప్ అంటే కిరణ్ అబ్బవరం ర్యాంప్ అని దర్శకుడు తెలిపారు. ఈ కథవిని బాగా నవ్వుకున్నానని, ఈ దీపావళికి ఎంత పోటీ ఉన్నా సినిమా విజయంపై పూర్తి నమ్మకంతో ఉన్నామని నిర్మాత రాజేష్ దండా తెలిపారు.

# సరస్వతిగా వరలక్ష్మి

వరలక్ష్మి శరత్‌కుమార్ తన కెరీర్‌లో మరో అడుగు ముందుకేశారు. స్వీయ దర్శకత్వంలో తన సోదరి పూజా శరత్‌కుమార్‌తో కలిసి ఆమె ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమా పేరు 'సరస్వతి'. శనివారం ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ని విడుదల చేశారు. హై కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్‌కుమార్ పాత్ర ఊహలకు అందని విధంగా ఉంటుందని, ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు. ప్రకాశ్‌రాజ్, ప్రియమణి, నవీన్‌చంద్ర కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ప్రవీణ్ డేనియల్, నిర్మాణం: దోస డైరీస్.





# బాలీవుడ్‌లో బంపరాఫర్

బాలీవుడ్‌లో 'ఫోర్స్' ఫ్రాంఛైజీ చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. జాన్ అబ్రహం హీరోగా రూపొందిన రెండు భాగాలు ప్రేక్షకాదరణ పొందాయి. ఈ యాక్షన్ థ్రిల్లర్ సిరీస్‌లో మూడో సినిమా రానుంది. భవ్ ధూలియా దర్శకుడు. ఈ చిత్రంలో కథానాయికగా మీనాక్షి చౌదరిని ఖరారు చేశారు. హిందీలో పూర్తిస్థాయి నాయికగా ఆమె నటించబోతున్న తొలిచిత్రమిదే కావడం విశేషం. తెలుగులో హిట్-2, గుంటూరు కారం, లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం చిత్రాలతో మంచి విజయాలు దక్కడంతో కొన్నేళ్లుగా టాలీవుడ్‌లోపైనే దృష్టిపెట్టింది భామ. తాజాగా భారీ ఆఫర్‌తో హిందీలోకి రీఎంట్రీ ఇస్తున్నది. ఈ సినిమాలో ఆమె యాక్షన్ ప్రాధాన్యం ఉన్న పాత్రలో కనిపిస్తుందని, అందుకోసం కొన్ని వర్క్‌షాప్స్‌లో కూడా పాల్గొనబోతున్నదని టాక్. నవంబర్‌లో ఈ చిత్రం సెట్స్‌మీదకు వెళ్లనుంది.

# ఆశను నెరవేర్చుకునేందుకే అలా చేశా..

'మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే' చిత్రానికి గాను ఉత్తమనటిగా రాణీ ముఖర్జీ జాతీయ అవార్డును అందుకున్న విషయం తెలిసిందే. ఈ పురస్కార ప్రదాన వేడుకలో రాణీ ముఖర్జీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దానికి కారణం ఆమె మెడ లో ఉన్న గొలుసు. ఆ గొలుసుపై తన కుమార్తె 'అదిరా' పేరు చెక్కబడి ఉంది. ప్రస్తుతం ఈ గొలుసుతో ఉన్న రాణీ ముఖర్జీ ఫొటోలు వైరల్‌గా మారాయి. ఈ సందర్భంగా రాణీ ముఖర్జీ మాట్లాడుతూ 'నా కూతురు అదిరా చూస్తుండగా అవార్డు అందుకోవాలని ఆశించా. కానీ 14ఏండ్ల లోపు పిల్లలకు అనుమతి లేదు. దాంతో తను రాలేకపోయింది. నాకెంతో ప్రత్యేకమైన రోజున నా కూతురు నాతో లేకపోవడం బాధేసింది.



# కొల్చారం జెడ్పిటిసి స్థానం అన్ రిజర్వుడ్ కావడంతో.... అందరి దృష్టి కొల్చారం పైనే....

- స్థానిక నాయకులకు తలనొప్పిగా మారిన వైనం...




**కొల్చారం, సెప్టెంబర్ 28 (అక్షరకలం):-**

కొల్చారం జెడ్పిటిసి స్థానం అన్ రిజర్వుడ్ కావడంతో స్థానిక నాయకులకు తలనొప్పిగా మారినట్లు స్థానిక సమాచారం. కొల్చారం జెడ్పిటిసి రేసులో బి ఆర్ ఎస్ పార్టీ నుండి మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన ముత్యం ప్రవీణ్ కుమార్, కొల్చారం మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన మండల యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, పైతర గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి యాబన్నగారి కరుణ మల్లారెడ్డి కుమారుడు రవితేజ రెడ్డి , మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల భర్త సంతోష్ కుమార్, మాజీ జెడ్పిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి , వేమారెడ్డి జడ్పిటిసి రేసులో ఉన్నట్లు తెలుస్తుంది.

## - కాంగ్రెస్ పార్టీ నుండి....

కాంగ్రెస్ పార్టీ నుండి కొల్చారం జెడ్పిటిసి అభ్యర్థి రేసులో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి , నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్, కొల్చారం మండలం పైతర గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు ఏల్లుగారి శ్రీనివాసరెడ్డి, కొల్చారం మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి , కొల్చారం మండలం చిన్న ఘనపూర్ సొసైటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి కొల్చారం మండలం జడ్పిటిసి రేసులో ఉన్నట్లు స్థానిక సమాచారం.

# షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడు

**మతోన్మాద శక్తులను ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి**

**ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 118వ జయంతి**



**హుస్నాబాద్ సెప్టెంబర్ 28 అక్షర కలం :**

షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మాజీ నాయకులు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్యనారాయణసీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపే మల్లేష్ లు పిలుపునిచ్చారు.షహీద్ భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకుని ఏఐవైఎఫ్ సిద్దిపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో హుస్నాబాద్ లో అనబేరి సింగిరెడ్డి అమరుల భవన్ సీపీఐ ఆఫీస్ లో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మాజీ నాయకులు జాగీర్ సత్యనారాయణ సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్, %ూా౯ఖీ% సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్లి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అని వారు కొనియాడారు. 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్ 23 ఏళ్ళ చిరు ప్రాయంలోనే 1931 మార్చ్ 23న తన సహచరులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిపి ఉరితీయబడ్డారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావ శీల విప్లవకారులలో భగత్ సింగ్ అగ్రగణ్యుడని, ఈ కారణంగానే షాహీద్ గా దేశ ప్రజలు కొనియాడారని వారు గుర్తు చేశారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు బిచ్చల శ్రీనివాస్, గణేష్, చరణ్, మరియు పార్టీ నాయకులు ,కుమారస్వామి, ఎల్లయ్య, రవి, సమ్మయ్య, పద్మ, తిరుపతి, వెంకన్న, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీసులు.

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, సయ్యద్, సెప్టెంబర్, 28, (అక్షర కలం)**




మక్తల్: భార్యతో గొడవపడి రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకుంటున్నా వ్యక్తి ఫోన్ ను ట్రై చేసి ప్రాణాలు కాపాడిన సంఘటన మక్తల్ పోలీస్ స్టేషన్ పట్టణ పరిధిలోని రైల్వే ట్రాక్లో ఆదివారం జరిగింది. ఆ వ్యక్తికి పోలీసులు కౌన్సిలర్ కౌన్సిలింగ్ చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. వివరాల్లోకెళ్తే మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్ పై సూసైడ్ చేసుకోవడానికి వెళ్లిన నారాయణపేట టౌన్లోని బహార్ పేట చెందిన లాలు అనే వ్యక్తి దామరగిద్ద మండలం లోని సాకలోని పల్లి గ్రామంలో అత్తగారింట్లో భార్య భర్తల మధ్య గొడవ జరగ్గా క్షణికావేశానికి లోనై మక్తల్ రైల్వే ట్రాక్ పై సూసైడ్ చేసుకోవడానికి వెళ్తునా అని మేనమామకు వీడియో కాల్ చేసి చెప్పాడంతొ బాదితుడి మేనమామ డయల్ 100 కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో స్పందించిన మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి నరేష్, శ్రీహరి రంగంలోకి దింపి ఆధునిక టెక్నాలజీతో అతని సెల్ ఫోన్ ట్రేస్ చేసి లోకేషన్ తేలుకుని మక్తల్ పోలీస్ స్టేషన్ కి తీసుకోచ్చి కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఓ నిండు ప్రాణాన్ని కాపాడిన ఎస్సై ని పోలీస్ సిబ్బందిని ఇరువురి కుటుంబ సభ్యులు అభినందించారు.

# సర్దార్ షాహిద్ భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు



**సెప్టెంబర్ 28 సూర్యాపేట అక్షర కలం :**

సూర్యాపేట పట్టణ,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి దగ్గర్లోని, జాతీయ రహదారి ప్రక్కన గల కార్యాలయంలో సూర్యాపేట పూర్వ విధ్యార్ధి మిత్ర మండలి ఆధ్వర్యంలో, స్వాతంత్ర్య సమర కొదమ సింహం, బ్రిటిష్ ముష్కరుల మట్టి కురిపించి,భరత మాత బంధనాలు తెంచుటకు ఉరిత్రాడును ముద్దాడిన విప్లవ వీరుడు,"సర్దార్, షహీద్ భగత్ సింగ్ 118 వ జయంతి ఘణంగా నిర్వహించబడింది. తొలుత చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించి,"ఇంక్విలాబ్ జిందాబాద్", ఆశయ సాధనకు ముందుకు సాగుతున్నాం యని పాట పాడుచు, జోహార్లు అర్పించనైనది.ఈ సంధర్భంగా అధ్యక్షుడు, నల్లగుంట్ల అయోధ్య మాట్లాడుతు, భగత్ సింగ్ అమరత్వంతో యావత్భారతావని బ్రిటిష్ ముష్కర పాలన నుండి విముక్తి చెందిందన్నారు. ప్రధాన కార్యదర్శి, బయ్యా మల్లికార్జున్, మాట్లాడుతు, భగత్ సింగ్ త్యాగాల పునాదులపై భోగాలు అనుభవిస్తూన్న మనం, అయినకు ఋణపడి ఉన్నామని,ఆయన ఆశయాలు నెరవేరుస్తూ,అమరులు తమ ధన,మాన,ప్రాణాల్ని కోల్పోయి చిందించిన రక్తంతో సాధించిన స్వేఛ్ఛా, స్వాతంత్ర్యాన్ని నిరంతర నిఘా నేత్రంతో పరిరక్షించుకోకపోతే చరిత్ర క్షమించదని,మళ్ళీ గతం పునరావృతం అయ్యే బానిసబ్రతుకులపాలయ్యే ప్రమాదం ఉందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు,నల్లపాటి అప్పారావ్, కార్యదర్శులు తన్నీరు యాదగిరి, షేక్ సైదులు, వీర్లపాటి వెంకన్న, చంద్రమౌళి, సీనియర్ నాయకులు,దేవత్ కిషన్ నాయక్, బోళ్ళసామిరెడ్డి మరియు చిన్న రాజు,రవి,సైదులు,జానయ్య,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల కొండపైకి వెళ్లేందుకు ప్రైవేట్ వాహనాలకు బ్రేక్!

**గరుడ సేవ సందర్భంగా తిరుమలకు పోటెత్తిన భక్తజనం**

**4 వేల వాహనాలతో నిండిపోయిన పార్కింగ్ ప్రదేశాలు**

**కొండపైకి ప్రైవేట్ వాహనాల అనుమతిని నిలిపివేసిన అధికారులు**

**భక్తులు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని టీటీడీ సూచన**

**అలిపిరి వద్ద వేలాదిగా నిలిచిపోయిన వాహనాలు, భారీ ట్రాఫిక్**

**(అక్షరకలం):-**

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్యంత వైభవంగా జరిగే గరుడ సేవకు భక్తులు



భారీ సంఖ్యలో తరలిరావడంతో తిరుమల గిరులు జనసంద్రంగా మారాయి. అంచనాలకు మించి భక్తులు పోటెత్తడంతో రద్దీని నియంత్రించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. తిరుమల కొండపైకి ప్రైవేట్ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాల ద్వారా కూడా భక్తులు కాలినడకన పెద్ద సంఖ్యలో తిరుమలకు చేరుకుంటున్నారు. దీంతో తిరుమల క్షేత్రం మొత్తం గోవింద నామస్మరణతో మారుమోగుతోంది.కొండపైకి చేరుకోవాలనుకునే భక్తులు తప్పనిసరిగా ఆర్టీసీ బస్సులను మాత్రమే ఆశ్రయించాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో అలిపిరి వద్ద వేలాది వాహనాలు నిలిచిపోయాయి. దీంతో తిరుపతిలోని సప్తగిరి తనిఖీ కేంద్రం నుంచి గరుడ సర్కిల్ వరకు ట్రాఫిక్ భారీగా స్తంభించింది. ఇప్పటికే పార్కింగ్ ప్రదేశాలన్నీ దాదాపు 4,000 వాహనాలతో నిండిపోయినట్లు సమాచారం.మరోవైపు, గరుడ వాహనంపై శ్రీవారిని దర్శించుకునేందుకు లక్షలాది మంది భక్తులు తిరుమలకు చేరుకోవడంతో తిరుమాడ వీధుల్లోని గ్యాలరీలన్నీ పూర్తిగా నిండిపోయాయి. గ్యాలరీలు కిక్కిరిసిపోవడంతో భక్తులను మాడ వీధుల్లోకి అనుమతించడం లేదు. నందకం, రామ్ భగీచా, లేపాక్షి సర్కిళ్ల వరకు భక్తులు బారులు తీరిన పరిస్థితి కనిపిస్తోంది.



# నిండుకుండల్లా బునాది గాని చెరువు

**బునాదిగాని చెరువు వద్ద చెరువులో పూలు చల్లి స్వీట్లు పంచుకున్న కాంగ్రెస్ నేతలు**

**ఆనందోత్సవంలో రైతన్నలు...**



**వలిగొండ సెప్టెంబర్ 28 అక్షరకలం:**

మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామం పరిధిలో గల బునాదిగాని చెరువు నిండి అలుగు పోస్తు ఉండడంతో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు అలుగు వద్ద పూలుచల్లి స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ ప్రాంత రైతుల సాగునీటి కష్టాలను తీర్చిన అపర భగీరథుడని అన్నారు. బునాది గాని చెరువు పూర్తిగా నిండడంతో అలుగు పోస్తుందని,దీని ద్వారా రెడ్లరేపాక చెరువు నిండుతుందని,చెరువు నుండి కాల్వకు నీటిని విడుదల చేసినట్లయితే కంచనపల్లి, పులిగిల్ల ఇతర గ్రామాల్లోని చెరువులు నిండుతాయని,ఈ ప్రాంతం పూర్తిగా సస్యశ్యామలవుతుందని అన్నారు.ఈ ప్రాంత రైతాంగ సమస్యను తీర్చిన కుంభం అనిల్ కుమార్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేసు బుచ్చిరెడ్డి, మామిడి సత్తిరెడ్డి,బత్తిని సహదేవ్,కాసుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతకు ఏలే చంద్రశేఖర్ ప్రత్యేక పూజలు

**వలిగొండ సెప్టెంబర్ 28 అక్షరకలం:**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం రోజున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏలె చంద్రశేఖర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయ ప్రతి ఒక్కరిపై ఉండాలని,కొలిచిన వారికి కొంగుబంగారంగా అమ్మవారు ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు శివాజీ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# తిరుమల కొండపై వైభవంగా గరుడ సేవ... రెండు లక్షల మంది హాజరు

**శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజు అంగరంగ వైభవంగా గరుడ సేవ**

**మాడ వీధుల్లో పోటెత్తిన లక్షలాది భక్తజనం**

**ప్రత్యేకమైన లక్ష్మీహారం, మకరకంఠితో దర్శనమిచ్చిన మలయప్ప స్వామి**

**గోవింద నామస్మరణలతో మార్మోగిన తిరుమల గిరులు**

**ఉదయం మోహినీ అవతారంలో కనువిందు చేసిన శ్రీవారు**

కలియుగ వైకుంఠం తిరుమల క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన ఆదివారం సాయంత్రం జరిగిన గరుడ వాహన సేవ అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా సాగింది. తన ప్రియ వాహనమైన గరుత్మంతునిపై తిరుమాడ వీధుల్లో విహరిస్తున్న శ్రీ మలయప్ప స్వామి వారిని దర్శించుకునేందుకు లక్షలాదిగా భక్తులు తరలిరావడంతో తిరుమల గిరులు గోవింద నామస్మరణతో మార్మోగిపోయాయి. సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమైన ఈ అపురూప ఘట్టాన్ని వీక్షించిన భక్తులు భక్తి పారవశ్యంతో పులకించిపోయారు.బ్రహ్మోత్సవాలలో గరుడ సేవకు అత్యంత ప్రాముఖ్యత ఉండటంతో, దేశం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తిరుమలకు చేరుకున్నారు. మాడ వీధుల్లోని గ్యాలరీలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. దాదాపు రెండు లక్షల మందికి పైగా భక్తులు గరుడ సేవను ప్రత్యక్షంగా వీక్షించినట్లు అంచనా. నందకం, రామ్‌బాగ్, లేపాక్షి కూడళ్లతో పాటు, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు సైతం భక్తులతో నిండిపోయాయి. గరుత్మంతునిపై సర్వాలంకార భూషితుడై వస్తున్న తమ ఆరాధ్య దైవాన్ని చూసి భక్తులు ఆనంద భాష్పాలతో నీరాజనాలు పలికారు. గరుడ వాహనంపై ఊరేగుతున్న స్వామివారిపైకి కర్పూర హారతులను విసురుతూ తమ భక్తిని చాటుకున్నారు.ఈ గరుడ సేవ రోజున మాత్రమే స్వామివారికి అలంకరించే అపురూపమైన ఆభరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఏడాదికి ఒక్కసారి మాత్రమే మూలవిరాట్ నుంచి బయటకు తీసుకువచ్చే అత్యంత విలువైన లక్ష్మీహారం, మకరకంఠి వంటి ఆభరణాలను ఉత్సవమూర్తి అయిన మలయప్ప స్వామికి అలంకరించారు. ఈ దివ్యాభరణాల కాంతులతో శ్రీవారు మరింత శోభా య మానంగా దర్శనమిచ్చారు. అంతకుముందు ఉదయం, శ్రీవారు జగన్మోహిని అవతారంలో శృంగార రసాధి దేవతగా భక్తులను కటాక్షించారు. పక్కనే శ్రీకృష్ణుడు అభయహస్తంతో భక్తులకు అభయమిచ్చారు.పురాణాల ప్రకారం, తన తల్లి వినతను దాస్యం నుంచి విడిపించేందుకు గరుత్మంతుడు దేవలోకం నుంచి అమృత భాండాన్ని తీసుకొచ్చాడు. మాతృమూర్తిపై ఆయన చూపిన అచంచలమైన భక్తికి మెచ్చిన శ్రీమహావిష్ణువు, గరుత్మంతుడిని తన నిత్య వాహనంగా స్వీకరించారు. ఆ ఘట్టానికి ప్రతీకగా ఏటా బ్రహ్మోత్సవాల్లో గరుడ సేవను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠమైన భద్రత, వైద్య, ట్రాఫిక్ ఏర్పాట్లు చేశారు.



# పార్టీ విధేయతే అంబటి కి దక్కిన మార్కెట్ పీఠం ..



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసే మత్కేపల్లి వ్యవసాయ మర్కెట్ కమిటి కి చైర్మన్ గా నాగులవంచ వాసి, చింతకాని మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడు అంబటి వెంకటేశ్వరావు ని చైర్మన్ గా , మరో 17 మంది డైరెక్టరు లు గా నియమిస్తూ ఉతర్వులు జారీచేసింది. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం తో పాటు, రైతు బిడ్డ , మాజీ జర్నలిస్టు(ఉదయం, వార్త), అంబటి కాంగ్రెస్ పార్టి కి వీరవిధేయుడిగా, నిత్యం ప్రజలకు అందుబాటులో లో ఉండే సింప్లిసిటీ వ్యక్తి గా, మాస్ లీడర్ గా అంబటి గుర్తింపు పొందారు. చింతకాని మండలం నాగులవంచ లో మొదట వార్డు మెంబర్ గా రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి , 2004 నాగులవంచ బి1 ఎంపిటీసీ గా 550 పైగా ఓట్ల మెజార్టీ తో విజయం సాధించారు. గడిచిన 10 సంవత్సరాలుగా చింతకాని మండల కాంగ్రెస్ పార్టి అద్యక్షుడిగా కొనసాగుతూ, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క , అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ల అడుగు జాడల్లో చింతకాని మండలం లో కాంగ్రెస్ పార్టి బలోపెతానికి విశేష కృషి చెసారు. ఆ విధేయతే అంబటి కి మత్కేపల్లి వ్యవసాయ మర్కెట్ కమిటి కి చైర్మన్ పదవి వరించింది. ఈ సందర్భంగా అంబటి మాట్లాడతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన పై ఉంచిన నమ్మకాన్నీ నిలబెడతానన్నారు. చింతకాని, ముదిగొండ మండలాల రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చెస్తూ నుతన మర్కెట్ నిర్మాణం త్వరతగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తానన్నారు. తనకి ఈ అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకున్న డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క కి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినిలకు హృదయపూర్వక కృత్షతలు తెలిపారు. నుతన మర్కెట్ కమిటి కి చైర్మన్ గా నియమితులైన అంబటి కి పలువురు అధికారులు, నాయకులు, మాజీ ప్రజాప్రనిధులు శుభాకాంక్షలు తెలిపారు.

# కొల్చారం మండలం ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు....

## - కొల్చారం మండలం బిఆర్ ఎస్ వి వైస్ ప్రెసిడెంట్ బైకరి శ్రీకాంత్...



కొల్చారం, సెప్టెంబర్ 28 (అక్షర కలం):-

కొల్చారం మండల ప్రజలకు బతుకమ్మ పండుగ, దసరా పండగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు కొల్చారం మండలం బి ఆర్ ఎస్ వి వైస్ ప్రెసిడెంట్ బైకరి శ్రీకాంత్ తెలిపారు. మండల ఆడపడుచులకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ గత సంవత్సరం నుండి ఈ సంవత్సరం వరకు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్దిల్లి బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకుంటున్న సందర్భంగా వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. అలాగే దసరా పండుగ కూడా ప్రజలందరూ కొత్త బట్టలు ధరించి దసరా పండుగను ఘనంగా జరుపుకోవాలని , గత సంవత్సరం నుండి మళ్లీ వచ్చే బతుకమ్మ పండుగ , దసరా పండగకు మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్దిల్లి ఆయురారోగ్యాలతో, పాడిపంటలు, పశువులను , అందర్నీ భగవంతుడు చల్లగా చూడాలని ఆ భగవంతుని వేడుకుంటున్నానని ఆయన తెలిపారు.

# మోడీ పాలనపై ప్రజా పోరాటం చేస్తాం

## సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి:

## బిసిల 42 శాతం రిజర్వేషన్లుకు సిపిఐ సంపూర్ణ మద్దతు:



చిట్యాల: అక్షర కలం, ప్రతినిధి

భారత దేశంలో కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను చేస్తూ ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి అడ్డుకట్ట వేయడమే వామపక్ష శక్తుల లక్ష్యం అని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి అన్నారు. జాతీయ కార్యదర్శిగా పల్లా వెంకట రెడ్డి ఎన్నికై చిట్యాల మండలనికి ఆదివారం తొలిసారిగా వచ్చిన సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు మునుకుంట్ల నాగయ్య నివాసంలో ఆయనకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రమాదకరమైన నిర్ణయాలను అడ్డుకునేందుకు తమ పార్టీ సమాయత్తం అవుతుందన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి ఏర్పాటు చేసి కూటమి అధికారంలోకి రాకపోయినప్పటికీ బీజేపీకి సీట్ల సంఖ్య తగ్గించడంలో విజయం సాధించడం జరిగిందని గుర్తు చేశారు. బిజెపి ఇతర పార్టీల మద్దతుతో అధికారంలో ఉండి అన్ని ప్రభుత్వ వ్యవస్థలను తన ఆధీనంలోకి తీసుకొని ఎన్నికల కమిషన్ ద్వారా బీహార్ రాష్ట్రంలో ఇతర దేశాల నుండి చొరబాటుదారులు వస్తున్నారని సాకు చూపి బిజెపి హేతర ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బిజెపికి వ్యతిరేకంగా గ్రామాలలో ప్రజా సంఘాల నిర్మాణం చేపట్టి ప్రజలను చైతన్యం చేసి ప్రజా పోరాటాలు నిర్వహించేందుకు కార్యచరణ రూపొందిస్తుం న్నామని పేర్కొన్నారు. బిసిల 42 శాతం రిజర్వేషన్లు కు సిపిఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, రాష్ట్రంలో బీసీల జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం ప్రభుత్వం అనుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని అన్ని రాజకీయ పార్టీలు అనుకూల%శీ% అని స్పష్టంగా చెప్పినప్పటికీ రిజర్వేషన్లుకు వ్యతిరేకంగా కోర్టు కు పోవడం అవివేకం అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు కు సిపిఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగక ఏడాది నుండి గ్రామాలలో అభివృద్ధి నోచుకోక సమస్యలతో సంక్షోభం ఏర్పడిందని దీని ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సాంఘిక సంస్థ ఎన్నికలు జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు కృషి చేయాలని కోరారు.

## కెమికల్ ఫార్మా కంపెనీలకు అనుకూలంగానే త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణం:

అనంతరం ఆ పార్టీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణం కెమికల్ ఫార్మా కంపెనీల భూములకు నష్టం కలగకుండా చిన్న కారు, సన్న కారు రైతులతో పాటు పేద ప్రజల భూములకు నష్టం కలిగే విధంగా ఉందని ఆరోపించారు. మూడుసార్లు అలైన్మెంట్ చేసిన భూములు కోల్పోతున్నా బాధితులకు బహిరంగ మార్కెట్ ప్రకారం నష్టపరిహారం ఇవ్వకపోవడం వల్ల బాధితులకు తీవ్రంగా నష్ట%శీ% జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా కేంద్రం చుట్టూ వేస్తున్న ఔటర్ రింగ్ రోడ్డు లో భూములు కోల్పోతున్న వారికీ సరైన నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, యాదాద్రి భువనగిరి మాజీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా నాయకులు ఏశాల అశోక్, మండల కార్యదర్శి ఎం డి అక్బర్, నాయకులు బోడిగె సైదులు, జిల్లా సత్యం,ఎస్ కె షరీఫ్ జిల్లా యాదయ్య, మునుకుంట్ల నాగయ్య, బాలరాజు, బోల్లగొరి లింగయ్య, తదితరులు ఉన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో వికలాంగులకు సన్మానం



చిట్యాల : అక్షర కలం , ప్రతినిధి

భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని 15 రోజుల పాటు నిర్వహించే సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున చిట్యాల బీజేపి నాయకులు వికలాంగులను సన్మానించారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు 15 రోజుల పాటు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర శాఖ, జిల్లా శాఖ పిలుపుమేరకు చిట్యాల బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో చిట్యాల పట్టణ కేంద్రంనికి చెందిన బొబ్బలి నాగేష్, బాదం శ్రీనివాస్ అను వికలాంగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు చికిలం మెట్ల అశోక్, కన్నీబోయన మహాలింగం, పల్లె వెంకన్న, జిల్లా మాజీ కార్యదర్శి బోడిగే అశోక్, జయరాపు రామకిష్ణ,కంచర్ల శంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందటి చంద్ర రెడ్డి, కార్యదర్శి కన్నీబోయన మురళి, బెల్లి నరేష్, సిలివేరు నాగరాజు, దామరోజు నాగరాజు, మేకల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి భజరంగ్ కు అవార్డు ప్రధానం





అక్షర కలం/ ప్రతినిధి:



ఫోటో జెనిక్ అర్ట్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల పోటీలలో గెలుపొందిన నల్లగొండ జిల్లా సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది భ జరంగ్ ప్రసాద్ కు ఆదివారం గుంటూరు జిల్లా మోదుకూరు వేమన సాహిత్య వికాస భవనంలో ఆంధ్ర లయోలా కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సింగారెడ్డి మెల్కియార్, వైస్ ప్రిన్సిపల్, విజువల్ కమ్యూనికేషన్ హెచ్ ఓ డి గడ్డం రాయప్ప, పురావస్తు పరిశోధకులు డాక్టర్ ఏమని శివనాగిరెడ్డి చేతులమీదుగా ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు పొందినందుకుగాను పలువురు శుభాకాంక్షలు తెలిపారు

# మహా చండి దేవిగా చిట్యాల కనకదుర్గమ్మ



చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గల చిట్యాల కనకదుర్గ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర దూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఏడవ రోజు అమ్మవారు శ్రీ మహా చండీ దేవిగా పసుపు రంగు వస్త్రంలో దర్శనమిచ్చారు. పులిహోరను నైవేద్యంగా సమర్పించారు. మహిళ భక్తులు కుంకుమార్చనలు చేశారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, ముఖ్య అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, సహా అర్చకులు దుర్గేష్ శర్మ, గోవింద్ శర్మ, పాల్గొన్నారు.

## మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

నకిరేకల్ నియోజకవర్గం : అక్షర కలం, ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో ఇటీవల గొర్ల రవి అని వ్యక్తి గుండెపోటుతో మరణించడంతో అతని కుటుంబానికి మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ద్వారా ఆదివారం రోజు వారి కుటుంబ సభ్యులకు 14 రకాల నిత్యవసర సరుకులు ఫౌండేషన్ ద్వారా అందజేశామని ఫౌండేషన్ ముఖ్య సభ్యులు నీలం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం తినే అన్నం ముద్దలో నాలుగు మెతుకులు పేదవారికి సహాయం చేయాలని లక్ష్యంతో మొదలైన ఫౌండేషన్ ద్వార నేటికీ 5000 కుటుంబాలకు సహాయం అందజేయడం అలాగే ఫౌండేషన్ లో ఉన్న 800 ఎనిమిది వందల మంది సభ్యుల సహకారంతో 15 కుటుంబాలకు చిన్న తరహా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధికి మార్గం చూపే ప్రయత్నం నిరంతరం చేస్తున్నామని వీరి కుటుంబానికి ఫౌండేషన్ అండగా ఉంటూ పిల్లల చదువుల కొరకు కూడా మా ప్రయత్నం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు నోముల యాదగిరి , వేముల సైదులు, మేడి పృధ్వి , భాష పాక వంశీ , నల్ల నవీన్ కుమార్ , గోర్ల బుచ్చమ్మ , గీత తదితరు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# నాగార్జున సాగర్ కు భారీగా వరద ప్రవాహం,..

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 28 అక్షర కలం :

## 26 గేట్లు 15 అడుగులు మేర ఎత్తి దిగువకు విడుదల..

## ఉరకలేస్తున్న కృష్ణమ్మ 5 లక్షల క్యూసెక్కుల భారీ వరద...

నాగార్జునసాగర్:

ఎగువ కృష్ణానది పరి వాహక ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణమ్మ ఉరకలేస్తు జలకళను సంతరించుకుంది.ఆదివారం ఉదయం నుండి నాగార్జునసాగర్ రిజర్వాయర్ కు 5 లక్షల క్యూసెక్కుల పై చిలుకు భారీ వరద ఉధృక్తి కొనసాగుతుంది. శ్రీశైలం జలాశయంకు వరద ప్రవాహం కొనసాగుతుండటంతో క్రస్ట్ గేట్లను మరియు జలవిద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 5,88,743 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న నాగార్జునసాగర్ రిజర్వాయర్ కు విడుదల చేస్తున్నారు.దీనితో నాగార్జునసాగర్ డ్యామ్ 26క్రస్ట్ గేట్లలలో 24 గేట్లను 15అడుగులు,2 గేట్లను 20 అడుగుల మేర ఎత్తి 5,45,884 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## నాగార్జునసాగర్ డ్యామ్ సమాచారం

నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 585.80 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 299.7430 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,130 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 8529 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా నీటి విడుదల లేదు,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1200 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా నీటివిడుదల కొనసాగడం లేదు. రిజర్వాయర్ నుండి వచ్చిన నీటిని వచ్చినట్లు మొత్తం 5,88,743 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.



# బిజ్జం వెంకటేశ్వర్ రెడ్డి పై ఫిర్యాదు



**అక్షర కలం /భద్రాచలం**

భద్రాచలపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ కి మరియు సిఐ కి భద్రాచలం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తాళ్లూరు చిట్టిబాబు వినతిపత్రం హిందూపూర్ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రెడ్డిపాలెం చెందిన బిజ్జం వెంకటేశ్వర రెడ్డి పై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగినది ఈ సందర్భంగా బాలకృష్ణ ని కాల్చి వేయాలని కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అతనిపై విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ దరఖాస్తు లో కోరారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహబూబాద్ పార్లమెంటు ఉపాధ్యక్షులు కొడాలిశ్రీనివాసన్ సొసైటీ అధ్యక్షులు అభినేని శ్రీనివాసరావు భద్రాచల పట్టణం అధ్యక్షులు తాళ్లూరు చిట్టిబాబు నూతలపాటి దాసయ్య అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో ఎదగాలి : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.





**చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి**

యువత కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామ సమీపంలో నేషనల్ హైవే 65 వద్ద ఆదివారం రోజున నూతనంగా ఏర్పాటు చేసిన కార్నివల్ రెస్టారెంట్ ను రోడ్లు భవనాల, మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు పరిమితంగా ఉంటాయని, ప్రభుత్వం అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని, యువత స్వయం ఉపాధి కల్పించుకొని స్వశక్తితో ఎదగాలని అన్నారు. కష్టపడనిదే ఏది సాధించలేమని, నూతనంగా రెస్టారెంట్ ను ఏర్పాటు చేసిన యువకులను అభినంధించి రెస్టారెంట్లో వంటగదిని నిత్యం పర్యవేక్షిస్తూ ఆహార పదార్థాలు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని, హైవేపై వచ్చి పోయే ప్రయాణికులకు రుచి కరమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. నూతనంగా వ్యాపారాన్ని ప్రారంభించిన యువకులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, ఏనుగు రఘు మా రెడ్డి, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడవి బిడ్డల ఆచారాలు అపురూప జీవన విధానాలు ,..ఐ టి డి ఏ, పి ఓ, బి.రాహుల్

**అక్షర కలం/ భద్రాచలం**

అడవి బిడ్డలఆచారాలుఅపురూప జీవన విధానాలు సజీవ సంస్కృతికి భావితరాలకు విలువైన సమాచార వేదికభద్రాచలంఐటిడిఏప్రాంగణంలోనిట్రైబల్ మ్యూజియంనుఅద ్భుతంగా తీర్చిదిద్దిపర్యాటకులనువిశేషంగాఆకర్షించినందుకు మరియు మ్యూజియంను ప్రాచర్యంలో తీసుకురావడానికి కృషి చేస్తున్నందుకురెండు వేల ఇరవైఐదు సంవత్సరానికి టూరిజం ఎక్సెన్స్ అవార్డును సీఎం చేతుల మీదుగా అందుకోవడంజరిగిందనిఐటిడిఏప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ప్రపంచపర్యాటకదినోత్సవవేడుకల్లో భాగంగా శిల్పారామం లో జరిగిన ఈ వేడుకలలోతెలంగాణరాష్ట్రఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి పాల్గొని సజీవసంస్కృతికినిలయంగారూపుదిద్దుకున్న ట్రైబల్ మ్యూజియంగిరిజనుల ఆనాటి ఆచారసంప్రదాయాలుజీవనవిధానంపండుగలుఉపయోగించినపనిముట్లుఅన్నిసేకరించితర తరాలుగావస్తున్నసంస్కృతిసాంప్రదాయాలనుకళ్ళకుకట్టినట్లుగామ్యూజియంరూపంలో పర్యాట క ులు,( శీసీతారామచంద్రస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మరియు




ఖండాంతరాలకు గిరిజన సంస్కృతిని తెలుసుకునే విధంగా అందుబాటులోకి తెచ్చినందుకు మరియు పాత తరం ఆదివాసి గిరిజనుల వంటకాలు పర్యాటకులు ఆస్వాదించేలా అందు బాటులో తెచ్చినందుకు పి ఓ మరియు ఏపీవో జనరల్ డేవిడ్ రాజును వారువారు ప్రత్యేకంగా అభినందించినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన అధికారులు పర్యాటకశాఖ సిబ్బంది, సిని ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయండి

## -భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఘన నివాళి




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : దేశానికి నిరుద్యోగ సమస్య పెను సవాలుగా మారిందని ఇటువంటి పరిస్థితుల్లో భగత్సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ చట్టాన్ని రూపొందించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ డిమాండ్ చేశారు. విద్యకు తగిన ఉపాధి అన్నది పోయి అసలు ఉపాధే కరువైందని దేశ వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక కోట్లాది మంది -యువశక్తి నిర్వీర్యమవుతుందన్నారు. భగత్సంగ్ 118వ జయంతిని ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో -నిర్వహించారు. భగత్సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశం నిరంతరం మననం చేసుకోవడంతో పాటు యువత భగత్సంగ్ను స్ఫూర్తిగా తీసుకుని పని చేయాలన్నారు. 23 ఏళ్లకే దేశం కోసం ప్రాణాన్ని తృణప్రాయంగా భావించిన భగత్ సింగ్ - యువతకు ఆదర్శం కావాలన్నారు. దేశం సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నదని నిరుద్యోగం, మత ఉన్మాదం, పెరుగుతున్న కార్పొరేటీకరణ, ఆర్థిక అంతరాలు ఇబ్బందికరంగా మారాయన్నారు. వీటిపై యువత పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. పాలక వర్గాలు కేవలం ఓట్ల రాజకీయాలు చేస్తున్నాయి తప్ప యువ -శక్తిని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందించడం లేదని రామకృష్ణ ఆరోపించారు. ప్రభుత్వం రంగం వట్టిపోయి ప్రైవేటు రంగం దిన దిన ప్రవర్థమానమవుతున్న దశలో యువత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వలసలు పెరిగిపోతున్నాయని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వట్టిపోతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సమరశీల పోరాటాలు మాత్రమే పరిష్కారం చూపగలవని రామకృష్ణ తెలిపారు. సమరశీల పోరాటాలకు "యువతను సన్నద్ధం చేయడమే భగత్సింగ్కు ఇచ్చే సరైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మద్దోజు శ్రవణ్ కుమార్, మామిళ్ల శ్రీనాథ్ రెడ్డి, మామిడాల కిరణ్, ఆముదాల వెంకన్న, రఫీ, వీరబాబు, అజయ్, సూరి, ఖాసీం, శివ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల స్థితిగతుల పరిశీలన

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీన రాష్ట్ర పురావస్తు శాఖ సంచాలకులుగా ప్రొఫెసర్ అర్జునరావు కుతాడిని నియమించింది. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయన నల్గొండ జిల్లాలోని పానగల్ గ్రామంలో ఉన్న రాష్ట్ర రక్షిత కట్టడాలైన పచ్చల సోమేశ్వర ఆలయం, ఛాయా సోమేశ్వర దేవాలయం మరియు జిల్లా పురావస్తు ప్రదర్శనశాలను ఈరోజు సందర్శించారు.






















**నల్లగొండ సెప్టెంబర్ 28 అక్షర కలం :**

ఆలయాల స్థితిగతులను పరిశీలించిన అనంతరం, వాటి అభివృద్ధి కోసం పురావస్తు శాఖ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులకు మరియు పర్యాటకులకు ఆలయాల చరిత్ర తెలియజేసే విధంగా సైన్‌బోర్డులు, వివరణాత్మక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, ఆలయ గోడలపై ఉన్న వైట్‌వాష్‌ను వెంటనే రసాయనిక శుద్ధి (కెమికల్ క్లీనింగ్) చేసి, శిల్ప సంపదను మరియు చరిత్రను భక్తులు, పర్యాటకులు స్పష్టంగా చూడగలిగేలా చేయాలని ఆదేశించారు. ఆలయంలో ఉన్న శాసనాల వివరాలను కూడా బోర్డుల రూపంలో ప్రదర్శించి చరిత్రకారులకు, పర్యాటకులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. పర్యాటకులకు ఆలయ చరిత్ర వివరించడానికి ఒక టూరిస్ట్ గైడ్‌ను కూడా నియమించాలని ఆయన పేర్కొన్నారు. పచ్చల సోమేశ్వర ఆలయం మరియు ఛాయా సోమేశ్వర ఆలయంలో సంరక్షణ పనులు చేపట్టాలని ఆయన ఆదేశించారు. సంచాలకులు పురావస్తు శాఖ సిబ్బంది తయారుచేసిన అంచనాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఈ అంచనాలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. జిల్లా పురావస్తు ప్రదర్శనశాలను కూడా ఆయన తనిఖీ చేశారు. ఈ ప్రదర్శనశాల జిల్లాకే తలమానికమైనది. దానిని 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. ఇందులో కొత్తగా అభివృద్ధి చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంచాలకులతో పాటు ఉపసంచాలకులు డాక్టర్ పి. నాగరాజు, ఎన్. నర్సింగ్ నాయక్, మహాత్మా గాంధీ యూనివర్సిటీకి చెందిన చరిత్రకారులు డాక్టర్ హమ్మద్ షరీఫ్, డాక్టర్ కిషోర్, పాల్ రెడ్డి వెంకట్ రెడ్డి, గుండగోని యాదయ్య, కొడిదల ఎల్లయ్య, గుండగోని శ్రీనివాస్ మరియు పురావస్తు ప్రదర్శనశాల సిబ్బంది పాల్గొన్నారు.



## మక్తల్ లో ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు: మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి- జిల్లా యోగేష్ గౌతమ్





**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, సయ్యద్, సెప్టెంబర్, 28, (అక్షర కలం)**

మక్తల్ బస్టాండ్, బ్యాంకుల వద్ద రద్దీ గల ప్రధాన చౌరస్తాల్లో ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా పూర్తి స్థాయిలో నిఘా ఉంచి, ఫింగర్ ప్రింట్ డివైస్ తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని మక్తల్ %వా×% భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ... మక్తల్ బస్టాండ్, బ్యాంక్ ల వద్ద అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, బస్టాండ్ లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బస్సుల్లో ప్రయాణించేటప్పుడు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని మరియు తమ విలువైన బంగారు వస్తువులను, బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని కోరారు అలాగే అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు. అలాగే బ్యాంకుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు డ్రా చేసుకోవడానికి మరియు అమౌంట్ డిపాజిట్ చేయడానికి వచ్చేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బ్యాంకుల వద్ద దొంగలు మాట వేసి వెంట ఫాలో అయి దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తలు పాటించాలని ఎస్సై గారు కోరారు. మక్తల్ పరిధిలో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు. ఈ తనిఖీల్లో మక్తల్ పోలీసులు నరేష్, మహేష్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో యువకులకు అవకాశం ఇవ్వండి....

**- మాదాసి కురువ ఉమ్మడి పాలమూరు గౌరవ అధ్యక్షులు చిత్తనూర్ ఆశప్ప..**

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, సయ్యద్, సెప్టెంబర్, 28, (అక్షర కలం)**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేయాలని, పోటీకి అవకాశం కల్పించాలని మాదాసి కురువ ఉమ్మడి పాలమూరు గౌరవ అధ్యక్షులు చిత్తనూర్ ఆశప్ప కోరారు. ఆదివారం ఆయన మరికల్ మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పదికాలాలపాటు ప్రజా శ్రేయస్సుకు పనిచేయాలంటే గ్రామాల్లో యువతకు చాన్స్ ఇవ్వాలని కోరారు. యువ రక్తం హస్తం పార్టీలో ఉన్నంతగా మరే పార్టీలో లేదని చెప్పారు. నారాయణపేట నియోజకవర్గం పరిధిలో యువతీ యువకులకు స్థానిక ఎలక్షన్స్ లో అత్యధిక ప్రాధాన్యతనిచ్చి పోటీకి అవకాశం కల్పించాలని ఆయన అన్నారు.

## -తండ్రి నారాయణపేట ఆర్ టి సి కంట్రోలర్.- కూతురు డిప్యూటీ కలెక్టర్ .

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సయ్యద్, సెప్టెంబర్, 28,( అక్షర కలం)**



నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన వీణ గ్రూప్ 1 లో ర్యాంక్ సాధించి డిప్యూటీ కలెక్టర్ అయ్యారు.తండ్రి శ్రీనివాస్ నారాయణపేట ఆర్టీసి కంట్రోలర్ గా పని చేస్తుండగా కూతురు వీణ డిప్యూటీ కలెక్టర్ గా ఎంపిక అయి రంగారెడ్డి శిక్షణ కలెక్టర్ గా ప్రభుత్వం నియమించింది.రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ఏడాదిపాటు శిక్షణపొందనున్నారు. అనంతరం రాష్ట్రంలో ఏదేని జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా పోస్టింగ్ పొందుతారు.కాగా తమ కూతురు డిప్యూటీ కలెక్టర్ కావడం పట్ల ఆమె తల్లిదం డ్రులు ఆర్టీసి కంట్రోలర్ శ్రీని వాస్,తల్లి వసుంధర ఆనం దం వ్యక్తం చేశారు.కాగా వీణ మాట్లాడుతు తను డిప్యూటీ కలెక్టర్ గా ఎంపిక కావడంలో తన తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉందని అన్నారు.పేద ప్రజల కష్టాలు తీర్చి వారి జీవి తాల్లో వెలుగులు నింపాల న్నదే తన ఆశయమని అన్నారు.

## రేపు ఏదులాపురం మున్సిపాలిటీలో మంత్రి పొంగులేటి పర్యటన

**- అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీలో సోమవారం పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా లెక్చరర్స్ కాలనీ (నడిమితండా)లో నూతనంగా ఈనాడు - ఈటీవీ ఆధ్వర్యంలో నిర్మించనున్న జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఉదయం 9గంటలకు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేయనున్నారు. కావున స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాల్సిందిగా కోరుతున్నాం.

# కొల్చారం మండలంలో పట్టు బిగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ....

## - అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న బీఆర్ఎస్...



**కొల్చారం, సెప్టెంబర్ 28 ( అక్షర కలం):-**

గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎలక్షన్లో కొల్చారం మండలంలో బీఆర్ఎస్ పార్టీ కొన్ని గ్రామాలలో డిపాజిట్ కోల్పోయిన విషయం అందరికీ తెలిసిందే.. స్థానిక ఎన్నికల కోసం చాప కింద నీరుల బీఆర్ఎస్ పార్టీ పుంజుకుంటుందని తాజా సమాచారం.. ఏదేమైనప్పటికీ స్థానిక ఎన్నికల్లో కొల్చారం మండలంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని కొల్చారం మండలంకు చెందిన కొంతమంది బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు" అక్షర కలం " రిపోర్టర్ తో తెలిపారు. కొల్చారం మండలంలో ఉన్న ఇరవై ఒక్క గ్రామ పంచాయతీలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలవడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను ఆరు నెలల్లో అమలు చేస్తామని చెప్పి మాట తప్పిందని, రైతులకు కన్నీళ్లలో రక్తపు నీళ్లు వచ్చేలా రైతులను హరిగోశ పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. రైతులు యూరియా కోసం నాన్న కష్టాలు పడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెత్తి చూడడం లేదని వివిధ గ్రామాల రైతుల ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో కొల్చారం జెడ్పిటిసి , ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకుంటామని, అదేవిధంగా 21 గ్రామపంచాయతీలలో సర్పంచ్, అభ్యర్థులను గెలిపించుకునే ప్రయత్నంలో కొల్చారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారని తాజా సమాచారం.

# థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్సై శ్రీకాంత్ రెడ్డిని విధుల నుండి సస్పెండ్ చేయాలి

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా ఎస్పీని ఆదేశించారు. ఎస్ ఐ ను సస్పెండ్ చేయడమే కాకుండా, సమగ్ర విచారణ జరపాలన్నారు.

నల్లగొండ /అక్షర కలం ప్రతినిధి :









యూరియా కోసం ధర్నా చేసిన విషయంలో ఈ నెల 9 న ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సాయి సిద్ధును విచారణ పేరుతో పిలిపించి తనను కులం పేరుతో దూషించడమే కాకుండా, కొట్టారని రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి కమిషన్ కు పిర్యాదు చేసిన నేపథ్యంలో ఆదివారం రాష్ట్ర ఎస్ ,సి ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య నల్గొండ జిల్లా,దామరచర్ల మండలం,కొత్త తండాలో బాధితుడు సాయి సిద్దు ఇంటికి వెల్లి పరామర్శించారు. అకారణంగా కొట్టడమే కాకుండా,వారి కుటుంబంపై తీవ్ర పదజాలంతో దూషించడం థర్డ్ డిగ్రీ ప్రయోగించడం తగదని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ఎస్ఐ ఈ రకంగా ప్రవర్తిస్తే కంచే చేను మేసిన తీరుగా ఉందని తెలిపారు. అన్యాయం జరిగినప్పుడు ఫిర్యాదు చేసేందుకు ప్రజలు పోలీసుల దగ్గరికి వస్తే పోలీసు లే ఇలా ప్రవర్తిస్తే ఎవరికి చెప్పుకోవాలని అన్నారు.ప్రజలను కాపాడాల్సిన ఎస్ఐ తప్పు చేస్తే ఎలా అని ప్రశ్నించారు. ఎవరైనా తప్పు చేస్తే శిక్షించేందుకు చట్టం ఉందని, కొట్టాల్సిన అవసరం లేదని ,కొట్టే అధికారం కూడా లేదని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం పోలీసులను ఫ్రెండ్లీ పోలీస్ గా ఉండాలని సూచిస్తున్నారని అన్నారు. ఎస్టీ ,లంబాడా అని సాయి సిద్దు ను తిట్టడం దారుణం అని, సాయి సిద్దు పై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం దారుణమని తెలిపారు. అందువలన ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ని తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్పీని ఆదేశించారు.ఈ విషయంపై సమగ్ర విచారణ నిర్వహించాలని, ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడుతానని తెలిపారు .ఫోన్ ద్వారా రాష్ట్ర షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ మంత్రి ,నల్గొండ ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో మాట్లాడటం జరిగిందని, సాయి సిద్దు కుటుంబాన్ని ఆదుకోవాలని, వైద్య పరంగా అయ్యే ఖర్చులు ప్రభుత్వం ఇవ్వాలని, ఎస్ఐపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సాయి సిద్దు కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఎస్సీ కమిషన్ అండగా ఉంటుందని తెలిపారు. ఎస్ సి కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాథోడ్ రాంబాబు, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి శశికళ, గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, డిఎస్పి రాజ శేఖర్ రాజు, తహసిల్దార్ జవహర్ లాల్,తదితరులు ఉన్నారు.

# ఏజన్సీ సమస్యలు పట్టని ప్రభుత్వం

## అధ్వానంగా రహదారులతో అవస్థలు

## సమస్యలపై సీపీఐ(ఎం) పాదయాత్ర

**అక్షర కలం/ కారేపల్లి:**






కారేపల్లి: ఏజన్సీ ప్రాంతాలలో సమస్యలు ప్రభుత్వాని పట్టటం లేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర లు విమర్శించారు. మాణిక్యారం ఉమ్మడి గ్రామపంచాయతీలో సమస్యలపై ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. మొట్లగూడెం నుండి మాణిక్యారం వరకు పాదయాత్ర సాగింది. మాణిక్యారం, చింతలపాడు, మొట్లగూడెం, కొత్తగుంపు గ్రామాల్లో సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రహదారి, రైల్వే అండర్ బ్రిడ్జిలో నిల్వ నీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు పాదయాత్ర బృందానికి తెలిపారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ మాణిక్యారం%-% మొట్లగూడెం గ్రామాల మధ్య ఆరు కిలోమీటర్ల రహదారి అసంపూర్తిగా మిగిలి అవస్థలు పాలు చేస్తుందన్నారు. ఈ రహదారికి ఫారెస్టు అనుమతుల ఆటంకం, బిల్లులు చెల్లింపుల జాప్యం వంటి కారణాలతో నిలిచిపోతూ వస్తుందన్నారు. 15 ఏండ్లుగా ఈ రహదారి పనులు సాగటం లేదన్నారు. ప్రస్తుతం కంకర వేసి బీటీ ఆగి పోయిందన్నారు. రైల్వే శాఖ కారేపల్లి%-%చీమలపాడు రైల్వే ట్రాక్ చింతలపాడు వద్ద ఉన్న రైల్వే గేటు ను తొలగించి అండర్ బ్రిడ్జి నిర్మాణం చేసిందన్నారు. ఈ బ్రిడ్జితో చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు మరింత బాధలు తప్పటం లేదన్నారు. వర్షాకాలంలో నిరంతరంగా అండర్ రైల్వే బ్రిడ్జిలో నీరు నిల్వ ఉండి రాక పోకలు సాగటం లేదన్నారు. ప్రయాణికులతో పాటు చేను పనులకు వెళ్లటానికి రైతులు నడుము లోతు నీటిలో నుండి వెళ్ళాల్సి వస్తుందని తెలిపారు. గతంలో అండర్ బ్రినీటిలో పడి బాలుడు మృతి ఘటన ఉందన్నారు. బ్రిడ్జిలో నీరు నిల్వ లేకుండా రైల్వే శాఖ చూడాలన్నారు. ఊట్కూర్%-%ఎర్రబోడు%-%గాదెపాడు ఆర్టీసీ బస్ నిలిచివేశారని దానిని పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఏజన్సీలో ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలపై స్పందించి పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారం కాకుంటే బాధిత గ్రామాల ప్రజలను సమీకరించి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదెర్ల వినయ్ కుమార్, దారావత్ వినోద్, సీపీఐ(ఎం) మండల నాయకులు కే.ఉమావతి, కరపటి సీతారాములు, పోతర్ల నాగేశ్వరరావు, భూక్యా ఈర్యా, గుగులోత్ బాబురావు, వాంకుడోత్ సతీష్, దూడా రాములు, వాంకుడోత్ బాబురావు, భూక్యా నాగేశ్వరరావు, వల్లపు లింగయ్య, రమేష్, రాజమ్మ, వీరమ్మ, సునిత, సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చేరుపల్లి లక్ష్మమ్మ ప్రథమ వర్ధంతి



అక్షర కలం /ప్రతినిధి :

చిట్యాల పట్టణంలోని బి ఆర్ ఫంక్షన్ హాల్ లో మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు గారి తల్లి గారు చేరుపల్లి లక్ష్మమ్మ గారి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి... ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు తమ్మినేని వీరభద్రం , జూలకంటి రంగారెడ్డి , పల్లా వెంకట్ రెడ్డి , ఆర్యవైశ్య సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు వనమ వెంకటేశ్వర్లు , తదితరులు పాల్గొన్నారు .

## భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్ గంజాయి మత్తుపానియాల నిర్మూలనకై పోరాడుదాం!!!

– యువత భవిష్యత్తును కాపాడుకుందాం.



నారాయణ పేట జిల్లా ప్రతినిధి సయ్యద్ సెప్టెంబర్,28, (అక్షర కలం)

భగత్ సింగ్ ఆశయ సాధనకై పోరాడుదాం. పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ప్రతాప్, మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు యాదగిరికామ్రేడ్స్ భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా కోటకొండ గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ప్రతాప్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు యాదగిరి , దేశం కోసం 29 ఏళ్లకే ఉరి కంబాన్ని ముద్దాడి బ్రిటిష్ వారి గుండెల్లో వణుకు పుట్టించిన నిజమైన దేశ స్వాతంత్ర భక్తుడు షహీద్ భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని దేశంలో సాగుతున్న అమెరికా సామ్రాజ్యవాదం కులం మతం గంజాయి మత్తు డ్రగ్స్ లాంటి వాటికి వ్యతిరేకంగా యువత పోరాడాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ,సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు హాజీ, పి వై ఎల్ నాయకులు అంజి జి.మీరు, పి వై ఎల్ జిల్లా మాజీ నాయకులు ఇస్మాయిల్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుభాష్ ,రాజు, జి. వెంకట్ రాములు, మిట్టే కాశీం , బి.మహమ్మద్ రఫీ, బి. మౌలాలి, జి రాఘవేంద్ర , రామచందర్, లు పాల్గొన్నారు.

## దసరా పండుగను పురస్కరించుకొని కబడి క్రీడా పోటీలు.





నారాయణ పేట జిల్లా ప్రతినిధి,సయ్యద్, సెప్టెంబర్ 28, (అక్షర కలం)

మందిపల్లి గ్రామంలో దసరా పండుగ ఉత్సవాల సందర్భంగా గ్రామంలోని యువకుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ క్రీడలను స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడలు సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఈ క్రీడా పోటీల్లో అధిక సంఖ్యలో యువకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణారెడ్డి, వార్డ్ మెంబర్స్ చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కాంతి రెడ్డి, లక్ష్మీనారాయణ, హన్మీ రెడ్డి,గ్రామ యువకులు వెంకటేష్, మనోహర్, రఘు, పి ఈ టి గణేష్ పాల్గొన్నారు.

## నవ యువక్ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన అన్న ప్రసాదం:



హైదరాబాద్: సెప్టెంబర్ 28, ( అక్షర కలం) : పాతబస్తీ నర్సారెడ్డి కాలనీ యువక్ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఘనంగా పూజలు నిర్వహించి అన్న ప్రసాద కార్యక్రమంనిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అదే విధంగా ఆదివారం రాత్రి మాతా జాగరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జై భవానీ యూత్ అసోషియేషన్ ఆర్గనైజర్ ప్రమోద్ కుమార్ మరియు నంద కిషోర్ కార్య నిర్వాహకులు పేర్కొన్నారు.

# నల్గొండ మినిస్టర్ క్యాంపు కార్యాలయం (ఇందిరా భవన్)లో ప్రజా దర్బార్





**తమ సమస్యలను చెప్పుకోవడానికి వచ్చిన ప్రజలను కలిసిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**వెంటనే పరిష్కారం అయ్యే సమస్యలకు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి క్లియర్ చేయాలని చెప్పిన మంత్రి**

నల్గొండ: సెప్టెంబర్ 28 (అక్షర కలం) :

నల్లగొండ జిల్లా కేంద్రంలోని మినిస్టర్ క్యాంప్ కార్యాలయం(ఇందిరా భవన్) లో ఆదివారం ఉదయం రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు.ఉదయం నుండి మంత్రి ఇందిరా భవన్ లో ప్రజలకు అందుబాటులో ఉన్నారు. తమ సమస్యలను చెప్పుకోవడానికి వచ్చిన వారిని కలిసి మాట్లాడారు. పలువురు వృద్ధులు,మహిళలు,పట్టణానికి చెందిన పలువురు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే పరిష్కారం అయ్యే సమస్యలకు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి క్లియర్ చేయాలని ఆదేశించారు. పలు వినతులు స్వీకరించిన మంత్రి, ఆమోదయోగ్యమైన సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు.

# ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపుతో నల్గొండ రంగారెడ్డి మహబూబ్నగర్ ఖమ్మం జిల్లాలకు మరణ శాసన రాసినట్లు అవుతుంది

## మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



అక్షర కలం ప్రతినిధి :

నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ6 గ్యారంటీల అమలు పై టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాకీ కార్డులను ఇంటింటా ప్రచారం చేశారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేసిన ఆరు గ్యారెంటీలు ఎక్కడా సరిగా అమ్ముడు కావడంలేదని ఆయన గుర్తు చేశారు తమ ప్రభుత్వం ఆధీనం కోసి ఆరు గ్యారెంటీలను ఆ వంద రోజులలో అమలు చేస్తామని గంభీర్యంగా పాలికిన పలుకు నేటికీ ఒకటి కూడా సరిగా అమలు కావడం లేదని అమలు అవుతున్నాయి కూడా అరకు రాగానే ఉంటున్నానని ఆయన ధ్వజమెత్తారు... ఇప్పటికే కృష్ణ బేసిన్ లో ఆలస్యంగా నీళ్లు వస్తున్నాయ్...ఆల్మట్టి ఎత్తు పెంచితే ఇక్కడున్న భూములు పడావు పడతాయి...అయిన ఇక్కడున్న అధికార కాంగ్రెస్ పార్టీకి సోయి లేదు..ఇది దద్దమ్మ ప్రభుత్వం.. ఏది పట్టించుకోవట్లేదు. ఆల్మట్టి పెంపుగాని జరిగితే ఇక్కడ పొలాలన్నీ ఎడారిగా మారాల్సిందే ..అందుకే బిఆర్ఎస్ పార్టీ తరపున నల్గొండ రైతులతో కలిసి చలో ఆల్మట్టి కార్యక్రమాన్ని చేపడతున్నాం.. ఆల్మట్టి వద్ద జరుగుతున్న కుట్రను బహిరంగంగా ఎండగడతాం... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంతసేపు కమిషన్లు, పంపకాలు తప్పితే తెలంగాణ రైతాంగ సమస్యల గురించి అవగాహన లేదు ..తెలంగాణ నీటి హక్కులు సాధించాలన్న సోయి లేదు.... నల్గొండ జిల్లా నుంచి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉన్నాడు ఆయనకు సోయి లేదు.. ఇక కోమటిరెడ్డి వెంకటరెడ్డి కైతే నీళ్ల గురించి ఎలాంటి అవగాహన లేదు.. అంగు ఆర్భాటాలు తప్పితే ప్రజల గురించి గానీ రైతులు గురించి గానీ ఆయనకి ఏ మాత్రం తెలియదు..ఆయన డమ్మీ ఓ మంత్రి.. .కేసీఆర్ గారి నాయకత్వంలో చలో ఆల్మట్టి కార్యక్రమం చేపట్టి ఆల్మట్టి వద్ద పెంపును అడ్డుకుంటాం..... ఈ రెండు మూడు రోజుల్లోనే ఒక కార్యక్రమాన్ని చేపడతాం.. నల్గొండ జిల్లా రైతాంగాన్ని పెద్ద ఎత్తున సమీకరించి చలో ఆల్మట్టి కార్యక్రమం చేపడతాం... పైన ఉన్నది కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వమే, కింద ఉన్నది రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబు ప్రభుత్వమే ,ఇక్కడున్న రేవంత్ రెడ్డి గురువుకు దక్షిణగా తెలంగాణ నీటి హక్కులను కట్టబెడుతుండు ..ఎట్టి పరిస్థితుల్లో బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు ..ఇక కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అడ్డగోలుగా ఇచ్చినటువంటి హామీలను అమలు చేయకుండా పచ్చి మోసం చేసింది ..కాంగ్రెస్ మోసాన్ని ఎండగడుతూ ఎక్కడికక్కడ బిఆర్ఎస్ పార్టీ సైన్యం కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టింది.. ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తుంది.. ఎక్కడికెళ్లిన ప్రజలు రైతులు వృద్ధులు కాంగ్రెస్ పార్టీపై దుమ్మెత్తిపోస్తున్నారు.. పచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆగ్రహంతో వున్నారు.. సందర్భం ఏదైనా కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెడతామని మాతో చెబుతున్నారు ..కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైంది.......మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

# పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**– వర్షాలకు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం ఎకరాకు లక్ష రూపాయలు కేటాయించాలి.....**

నారాయణ పేట జిల్లా ప్రతినిధి, సయ్యద్, సెప్టెంబర్, 28, (అక్షర కలం

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి పేటపేటట జిల్లా సిపిఐ ఉపాధ్యక్షులు పి వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రంలో జిల్లాలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు సకాలంలో నష్టపరిహారాన్ని అందజేయాలని ఆయన కోరారు. ఒక లక్ష రూపాయల చొప్పున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. వేలాది ఎకరాల పంటలు నష్టపోతున్న సంబంధించిన వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించడం లేదన్నారు. నేటికీ పీఠ జిల్లా కలెక్టర్ కానీ ఆడియో కానీ పంటలు పరిశీలించిన దాఖలాల లేవని ఆయన విమర్శించారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం రైతు నష్టంలు జరుగుతున్న పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కొరత ఏర్పడిన సకాలంలో యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతన్నలు ఉదయం లేచి రాత్రి వరకు రైతు వేదికల వద్ద ఫర్టిలైజర్ల దుకాణాల వద్ద యూరియా కోసం గంటల తరబడి కాపల కాయలసిన పరిస్థితి దాపరించిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులకు సకాలంలో పంట నష్టాన్ని అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు పి రాము, దేవదాసు వెంకటయ్య, కొండయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955